నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
12.11.2025

# భద్రతా నియమాలు పాటించండి ప్రమాదాలను నివారించండి

.టిప్పర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

.అవగాహనతోనే ప్రమాదాల నివారణ డ్రైవర్లకు పోలీసుల సందేశం

ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:**

ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని డీబీఎల్ రోడ్‌వర్క్స్ కంపెనీ పిఆర్వో ఆధ్వర్యంలో మంగళవారం టిప్పర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు సీఐ పులి రమేష్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ప్రజల ప్రాణ భద్రతకు బాధ్యత వహించాలని వాహనాలు నడిపే సమయంలో క్రమశిక్షణ జాగ్రత్త చాలా ముఖ్యమని అన్నారు మద్యం సేవించి వాహనంనడపడం చట్టరీత్యా నేరమని ఇటువంటి చర్యలతో ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోతాయని హెచ్చరించారు అలాగే వాహనాలు నడిపే సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదని సీటుబెల్ట్ హెల్మెట్ వంటి భద్రతా పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలన్నారుఅనంతరం ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇన్సూరెన్స్ పత్రాలు సకాలంలో రీన్యువల్ చేయాలని సూచించారు డ్రైవర్‌లు రోడ్డు సంకేతాలు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించకపోతే ప్రమాదాలు జరుగుతాయని కాబట్టి నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు డీబీఎల్ సంస్థ పిఆర్వో మాట్లాడుతూ సంస్థ తరపున డ్రైవర్లకు క్రమం తప్పకుండా భద్రతా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా ఉండాలని వాహన నిర్వహణలో నిర్లక్ష్యం చూపరాదని తెలిపారుఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది డీబీఎల్ సంస్థ ఉద్యోగులు టిప్పర్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# సీఎం రేవంత్ రెడ్డి ని కలవనున్న మేధావులు, రాజకీయనేతల బృందం

మేధావులబృందం సభ్యులు హైకోర్టు న్యాయవాది కిషన్ మామిళ్ళ. మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభతేదీ నిమిత్తం మాట్లాడుతాం పెద్ద హాస్పిటల్ కు పెద్దాయన డాక్టరు కిషన్ రావుపేరుపెట్టాల్సిందేనన్నారు మేధావులుకార్మికసంఘనేతలు, ప్రజా సంఘాలతోసమావేశం నిర్వహిస్తాం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

పటాన్ చెరువులో 300 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ని కలవనున్నట్లు మేధావుల బృందం సభ్యులు హైకోర్టు న్యాయవాది కిషన్ మామిళ్ళ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ఉపా ధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి లు తెలిపారు. సీఎం ను కలిసే మేధావుల బృందంలో పర్యావరణ వేత్త కే పురుషోత్తం రెడ్డి, ఆంధ్ర జ్యోతి పత్రిక మాజీ ఎడిటర్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ క స్బా శంకర్రావు, హైకో ర్టు న్యాయవాది వేణు మాధవ్, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ రావు తదితర మే ధావి బృంద సభ్యులు ఉన్నారని అన్నా రు.పటాన్ చెరువులో 300 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ప్రతిష్టాత్మకంగా నిర్మిం చిన నూతన పెద్ద దవఖాన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభ తేదీ మాత్రమే ఖరారుగా ఉన్నదని అన్నారు. సుప్రీం కోర్టులో కేసు వేసి, 567 కోట్ల సీఎస్ఆర్ నిధులు తెప్పించిన ఘనత దివంగత డాక్టర్ కిషన్ రావు దేనిని కొనియాడారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఇప్పటికే ఉచిత మంచినీరు తాగుతున్నారంటే అది డాక్టర్ కిషన్ రావు పుణ్యమే అని అన్నారు. కాలుష్య బారిన పడ్డ పారిశ్రామిక గ్రామాల రైతులకు నష్టపరిహారంగా బాధిత కుటుం బాలకు చెక్కులు ఇప్పించిన ఘనత కూడా డాక్టర్ కిషన్ రావుదేనని అన్నారు. ఇప్పటికీ పారిశ్రామిక యజమానులు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు (సీఎస్ఆర్ నిధులు) ప్రతి సంవత్సరం డిపాజిట్ చేస్తున్నారంటే ప్రధాన కారకులు డాక్టర్ కిషన్ రావు అని అన్నారు. త్వరలో పటాన్ చెరువులో మేధావులు, కార్మిక సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయ కులతో, ప్రజా సంఘాలతో కలిసి సింపోజి యంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇం టలెక్చువల్ బృందాలను ప్రధాన ఉప న్యాసకులుగా ఉండనున్నారని అన్నారు.




# జూబ్లీహిల్స్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎర్రగడ్డ డివిజనలోని హైమావతి నగర్, శాస్త్రి నగర్ లో గల కమ్యూనిటీ హాల్ లో పోలింగ్ బూత్ నంబర్ 317, 318, 319, 371, 372, 373 పోలింగ్ స్టేషన్ లో ఓటర్ల సరళిని పరిశీ లించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.















# కార్మికులకు ఒక ఆపద్బాంధవుడుగ ఉంటూ నిత్యం కార్మికులకు న్యాయం చేస్తున్న

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సనత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో " విద్యా బిలియన్ ఎల్.ఎల్.పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" హైదరాబాద్ కంపెనీ లో సాయి రాం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసే వారు,కంపెనీ యజమాన్యం ఎం కారణం లేకుండా వెంకట సాయి రామ్ నీ కావాలని కంపెనీలో నుంచి తీసివేయడం జరిగింది... వెంకట సాయి రామ్ అనే కార్మికుడు కి 15 రోజుల వేతనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం 58 వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా వెంకట సాయిరాం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు వెంకట సాయి రామ్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి ఆవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "విద్య బిలియన్ ఎల్ ఎల్ పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన 15 రోజుల వేత్తనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం కలిపి 58వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు వెంకట సాయి రామ్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...



# శ్రీశాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గువర్యుల 9వ శత జయంత్యుత్సవము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వరమపూజ్యులు,ప్రాతఃస్మరణీయులు,వేద-వేదాంగపారంగతులు, ఉభయభాషాప్రవీణులు,తెలంగాణవైకాళికులు,ఆచార్య,శిరోమణి,ఇత్యాదిబిరుదంకితులు, బ్రహ్మశ్రీ బ్రహ్మలీనశాస్త్రుల విశ్వనాథశాస్త్రి గురువర్యుల 9వశతజయంత్యుత్సవవేడుకలు కామారెడ్డిలోని తెలంగాణ కాణిపాక వినాయకునిగా ప్రసిద్ధిగాంచిన మహా మహిమాన్విత సంకష్టహరమహాగణపతి క్షేత్రఆవరణలో తేదీ.11-11-2025 మంగళవారం రోజు ఉదయం 8గంటల నుండి, వివిధ వైదిక,శాస్త్రసభా కార్యక్రమాలు,అత్యంత వైభవముగా జరుపబడినాయి,శిష్య-ప్రశిష్యవర్గము,భక్తులుసకుటుంబముగా పాల్గొని,ప్రసాదము స్వీకరించి, ధన్యతనొందినారు. ఈ కార్యక్రమము గణపతి క్షేత్ర వ్యవస్థాపకులు గంగవరం విజయ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో జరిగినది.



# నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గంజాయి ,డ్రగ్ కల్చర్ ని అరికట్టండి

నిజాంపేట బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో పెరుగుతున్న గంజాయి, డ్రగ్స్ మరియు బెల్ట్ షాప్ ల నియంత్రణ కొరకు తగిన చర్యలు చేపట్టాలని నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ శ్రీనివాస్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేటలోని వివిధ కాలనీలలో సాయంత్రం నుండి రాత్రి సమయంలో వివిధ కాలనీలలో అక్రమంగా వెలిసిన బెల్ట్ షాపుల వద్ద నుండి మద్యం సేవించడమే కాకుండా ఈ మధ్య కాలంలో గంజాయి మరియు డ్రగ్స్ కూడా విచ్చలవిడిగా విక్రయాలు పెరుగుతూ ఉన్నాయి అనడానికి ఈ మధ్యకాలంలో జరుగుతున్న వివిధ సంఘటనలే నిదర్శనమని ఈ మధ్య కాలంలోనే గంజాయి మత్తులో యువత జగద్గిరిగుట్టలో హత్యలకు కూడా పాల్పడుతున్నారన్న విషయం మనందరికీ తెలిసిందని గంజాయి డ్రగ్స్ తాగిన మత్తులో యువకులు చేస్తున్న దారుణాల వల్ల ఇతరులు ప్రయోభ్యాంతులకు గురి అవుతున్నారని కావున ఇలాంటి డ్రగ్స్ మరియు గంజాయి విష సంస్కృతికి యువత బానిసలు కాకుండా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో అక్రమంగా అమ్ముతున్న బెల్ట్ షాప్ ల పైన అదే విధంగా డ్రగ్స్ గంజాయి అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి వారి పైన తగిన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు దానికి స్థానికులంగా స్పందించిన ఎస్ఐ గారు పెట్రోలింగ్తో పాటుగా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సచిన్, సెక్రెటరీ సురేష్, అమరేందర్, త్రినాథ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# మక్కల కొనుగోలును మరింత వేగవంతం చేయాలి

### ఆన్లైన్లో మొక్కజొన్న పంటను నమోదు చేసుకోని రైతుల వివరాలను తక్షణమే నమోదు చేయాలి.

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన మక్కల మొక్కజొన్నల కొనుగోళ్ల ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐన వోలు మండలం నందనంలోని ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ పిఎసిఎస్ లో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు.మక్కల కొను గోలు కేంద్రానికి ఇప్పటివరకు ఎంతమంది రైతులు మక్కలను తీసుకువచ్చారని, ఇప్ప టివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత పంట ఉత్పత్తి రానుందని, అధి కారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు వరి ధాన్యం పరిశీలించి కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రం లోనికి రైతులు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి రైతులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సొసైటీ ద్వా రా వరి ధాన్యము కొనుగోలును ప్రార ంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రానికి మక్కలను తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచిం చారు. ఇంకా మొక్కజొన్న పంటలు వేసు కున్న రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోనట్లయితే వెంటనే వారి వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు



సంబంధించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎఫ్ ఎస్ సీ ఎస్ మార్ట్ ను సందర్శించిన కలెక్టర్.

ఐనవోలులోని నందనం ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ రూరల్ మార్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. మార్ట్ ద్వారా ఏయే వస్తువుల విక్రయాల ను చేపడుతున్నారనే వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్యామ్, మండల వ్యవసాయ అధికారి సునీల్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ మంత్రి కావాలని అమ్మవారికి ప్రత్యేక అర్చన

### ఏడుపాయల అమ్మవారిని వేడుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్లు.

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సంపా దించాలని ఆకాంక్షిస్తూ ఎల్లారెడ్డి మార్కె ట్ కమిటీ డైరెక్టర్లు మంగళవారం ఏడు పాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగం శంకరయ్య గారు, రవీందర్ రెడ్డి , గంగారెడ్డి , లక్ష్మణ్ , యం.డి.ఆరిఫ్ తదితరులు ఏడుపా య ల వన దుర్గాభవాని ఆలయంలో అమ్మ వారికి క్షీరాభిషేకం, ప్రత్యేక అర్చన చేసి, స్తానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు మంత్రి పదవి రావాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో ఎల్లారెడ్డి అభివృద్ధి కొత్త దిశలో సాగుతోంది. ప్రతి వర్గానికి న్యాయం జరుగుతున్న తరుణంలో ఆయనకు మంత్రి పదవి వస్తే మా నియోజకవర్గానికి మరింత బలం చేకూరుతుంది అని తెలిపారు. అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే చూపుతున్న దృఢ సంకల్పం, ప్రజా సమస్యలపై స్పందన, ప్రతి గ్రామానికి అందిస్తున్న సేవ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందని వారు అన్నారు. మదన్ మోహన్‌కు మంత్రి బాధ్యతలు కలగాలని కోరుకుంటూ అమ్మవారిని భక్తిపూర్వకంగా ప్రార్థించినట్లు డైరెక్టర్లు పేర్కొన్నారు.



# ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ

### కుగ్రామాల్లో ఆలయల్లో పూజలు జరుపుకోవాలి.

### బచ్చు. రాధాకృష్ణ పిలుపు .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం రోజున స్థానిక నర్సంపేట మండలం రూరల్ వికాస తరంగిణి కార్య వర్గ కార్యకర్తలు సమావేశం హోటల్ హరిత సర్కిల్, హనంకొండ, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో కార్య కర్తలు సమావేశం వికాస తరంగిణి కార్యా లయంలో జరిగింది, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు. రాధాకృష్ణ హాజరై వారి పర్యవేక్షణలో దూప దీప నైవేద్య ఆలయాల సందర్శన రెండవ రివ్వు సమావేశం జరిగింది 138 ఆలయాల సందర్శన టార్గెట్ ప్రస్తుతం 65 పైగా ఆలయాలు సందర్శించి వాటి రిపోర్ట్ ఫార్మాట్ రూపంలో ఫొటోస్, వీడియోస్ కార్యాలయానికి అందించడం జరిగిందని, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామా లలోని ఆలయ మందిరాల దర్శనం అక్కడి దూప దీప నైవేద్యం స్థితిగతులు ధర్మక ర్తలతో భక్తులతో అర్చకులతో అక్కడి ఆర్థిక నిత్య పూజలు ఆరాధన ఉత్సవాలు పర్య వేక్షణలో నర్సంపేట వికాస తరంగిణి ఇప్పటికే 12 ఆలయాలు సదర్శించడం అక్కడి ప్రజలు భక్తుల్లో మార్పు తీసుకు రావడానికి కృషి చేయడం జరిగిందని కార్యదర్శి దాస్యం.రంగనాధస్వామి సమావే శంలో వివరించారు, ఇట్టి కార్యక్ర మము లో రాధాకృష్ణ మాట్లాడుతూ స్వామి వారి మహాసంకల్పం గ్రామీన ప్రాంత ఆలయాల్లో రెడవ సారి దర్శించి అక్కడ సతషంగ్ సత్సగ్ దార్మిక కార్యక్రమాలు భక్తి కోలాటాలు ఏర్పాటు చేసి నిత్య ఆరాధన జరిపీయాలనీ చెప్పారు, నర్సంపేట కార్య కర్త మల్యాల వినయ్ మాట్లాడుతు మహే శ్వర గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం చాలా పురాతన శిదిలావస్థలో ఉన్న సందర్భం గ్రహిచి స్వయంగా దా తల సహకారం తో నిత్య అరాధన గోపు రానికి నూతన అలంకరణ సహకారం అవసరముంది అవి చేస్తున్నామని చెప్పా రు, సీనియర్ మహిలా కార్యకర్త తనూజ



మాట్లాడుతు ఆలయ సందర్శనలో ఎన్నో అనుభవాలు చూశామని భగవంతుడికి భక్తుడి మధ్య సారధి ఆర్చక పురోహితుడు అని అతని శ్రమ భక్తుల కోరికలు దైవనికి మంత్రాలతో చెప్పడం తద్వారా ప్రజల క్షేమం కోసం పాటుపడేవారు పురోహితులు అలాంటి పురోహితుడని అతని స్థితి గతి కూడా గ్రామస్థులు ఆలోచించాలని మనము నిత్యం ఎన్నో రకాల ఖర్చులు చేస్తున్నాం మన గ్రామం ఆలయం కోసం మనకోసం శాంతి కోసం సౌభాగ్యం కోసం సిరిసంపదలకోసం అర్చక స్వామి పాత్ర ముఖ్యమైనది అని వారిని వారి కుటుంబాన్ని ముక్యంగా కాపాడుకుంటే ఆలయం మరియు గర్బాలయంలో ఉన్న స్వామి మూల విరాట్టు ప్రసన్నుడావుతాడని చెప్పారు ఆనంతరం చివరగా కార్యకర్తలతో శ్రీ రాధాకృష్ణ ఆచార్య సేవ భగవత్ బాగవత సేవ బ్యానర్ ని ప్రారంభించారు, ఇట్టి కార్యక్రమం లో వివిధ ప్రాంతాలవారు నర్సంపేట విటి కార్యకర్తలు మల్యాల .వినయ్, కోట.శ్రీనివాస్, ఎర్రబోయిన. రాజశేఖర్, విటి వరంగల్ హనంకొండ శాఖ ప్రతినిధులు పెద్దలు పాల్గొని వారి సూచన సలహాలతో కార్యక్రమం సుసం పన్నం చేశారు,

# ఘనంగా యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వినియోగ దారుల నమ్మకం తోనే బ్యాంక్ ల పురోగతి ముడిపడివుందని, దాని ఫలితంగానే దేశం లోనే 5వ జాతీయ బ్యాంక్ గా అవతరించిన తమ యూనియన్ బ్యాంక్ తాళ్లపూడి శాఖ తో సహా అన్ని బ్రాంచిలు వ్యాపార పరంగా ముందున్నాయని తాళ్లపూడి శాఖ మేనేజర్ వి. నాగ రాజు పేర్కొన్నారు. మంగళ వారం యూనియన్ బ్యాంక్ తాళ్లపూడి శాఖలో 107 వ వార్షికోత్సవాన్ని వినియోగదారులతో కలిసి ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భన్గా మేనేజర్ మాట్లాడుతూ, వినియోగ దారులకు ఆర్థిక సేవలు అందించటం తో పాటు వారి కుటుంబాలు కి రక్షణ గా వుండే భీమా పోలసి లు ఆతి తక్కువ ప్రీమియం చెల్లించే విధంగా భీమా పథకాలు అమలు చేస్తు న్నామని ఆయన అన్నారు. తమ బ్యాంక్ శాఖ ఏర్పడి 107 లోకి పెడుతుంటే, తాళ్లపూడి శాఖ 57 సంవత్సరాలు అవుతోందని ఈ సంధర్బంగా కేకు కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఖాతాదారులు మధ్య జరిగిన వేడుక లో రైస్మిల్లర్లు రమేష్, సూరిబాబు, రంగ బాబు, ఏ.పి.ఎం మంగాయమ్మ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, బ్యాంక్ సిబ్బంది సబ్ మేనేజర్ కిరణ్, చంద్ర లేఖ, ప్రశాంతి, నటరాజ్, కన్నయ్య, శాస్ట్రీ, ఐ.కె.పి సిబ్బంది, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పదవ తరగతిలో మంచి మార్కులు, విషయపరిజ్ఞానాన్ని సంపాదిస్తే ఇంటర్ తో పాటు, అన్నింటిలో రాణించేందుకు అవ కాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందరికీ పుస్తకాలు వచ్చాయా? సిలబస్ ఎంతవరకు అయిందని? హాస్టల్లో భోజనం బాగుందా? చదువులో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగారు. అనంతరం చదువు ప్రాధాన్యత, పదవ తరగతి ప్రాముఖ్యతను ఆయన తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చద వాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. దీనివల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్ లో సీటు వస్తుందని, అంతేగాక ఏదైనా ఉపాధి ,ఉద్యోగాలకు పదవ తరగతిని అడుగు తారని చెప్పారు. పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని, దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తా యని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని, ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, పరీక్ష వాతావరణంలో చదవడం, అభ్యసనం చేయాలని అన్నారు. ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని, ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల








అనుకున్నది సాధించవచ్చని అన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనం తరం ఇదే ఆవరణలో నిర్వహిస్తున్న ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యా ర్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మా ట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు . జిల్లా కలెక్టర్ వెంట ఎంఈఓ శాంతయ్య ,తదితరులు ఉన్నారు.

# 18 కేజీల గంజాయి స్వాధీనం అయిదుగురి అరెస్ట్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీన పరుచుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు చీడికాడ ఎస్సై బీ సతీష్ తెలిపారు. సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మంగళవారం మధ్యాహ్నం సుమారు 03.15 గంటలకు ఎస్సై కు నమ్మకమైన సమాచారంపై మంచాల గదబూరు జంక్షన్ వద్ద ఎస్సై తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టగా, నాలుగు మోటార్ సైకిళ్ళపై ఐదుగురు వ్యక్తులు 18 కేజీల గంజాయితో ఏజెన్సీ ప్రాంతం నుంచి కోనాం మీదుగా వస్తుండగా, పోలీస్ వారికి పట్టుబడ్డారు. ఇందులో ముగ్గురు ఏజెన్సీ ప్రాంతం పెదబయలు మండలం వారు కాగ, మిగిలిన ఇద్దరు వినుకొండ, పల్నాడు జిల్లా





మరియు ప్రకాశం జిల్లాకు చెందిన వారు. పై ఐదుగురు ఆసాముల నుంచి 18 కేజీల గంజాయిని, 04 మోటార్ సైకిళ్ళను మరియు 05 సెల్ ఫోన్లను మధ్యవర్తుల సమక్షం లో సీజ్ చేసి, వారిపై ఎన్ డి పి ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ గంజాయిని ఏజెన్సీ ప్రాంతం నుంచి పల్నాడు, ప్రకాశం వ్యక్తులు గంజాయి సేవించుటకు తీసుకువెళ్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.

# బీహార్‌లో ఎన్‌డిఎకే పట్టం

### మరోమారు నితీశ్‌కు బీహారీల ఓటు

### అన్ని ఎగ్జిట్ సర్వేల ఫలితాలు ఎన్‌డిఎకు అనుకూలం

**పాట్నా, నీలగిరి వార్త,**

దేశంలో అతి పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు ఏ పార్టీకి పట్టం కడతాడంటూ దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఎన్నికల్లో విజయవకాశాలు ఎన్డీయే కూటమికి ఉన్నాయంటూ పలు సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఈ సర్వేల ఫలితాలు నిజమవుతాయా అనేది తెలియాలంటే.. నవంబర్ 14వ తేదీ వరకు ఆగాల్సి ఉంది. బీహర్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో 67 శాతానికిపైగా ఓటింగ్ నమోదు అయినట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల వేళ.. ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. దీంతో ఎన్డీయే కూటమి, మహాఘట్‌బంధన్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరోవైపు బీహర్‌లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు సుడి గాలి పర్యటనలు నిర్వహిం చారు. అలాగే లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం ఆ రాష్ట్రంలో ఇటీవల యాత్ర చేపట్టారు. బిహార్‌లో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరు ముగియడతో ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్ల డించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో పోలింగ్ నమో దైంది. ఆయా సర్వేలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడిం చాయి. వీటిలో ఎక్కువగా అధికార 'ఎన్డీయే'కు బిహారీలు మరోసారి పట్టం కట్టనున్నట్లు పేర్కొన్నాయి. అధికార పక్షానికి మెజార్టీ మార్కు 122 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనాకు వచ్చాయి. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అంతగా ప్రభావం చూపలేదని తెలిపాయి. బిహార్‌లో అధికార ఎన్డీయే 133-159 స్థానాల్లో విజయం సాధిస్తుందని పీపుల్స్ పల్స్



అంచనా వేసింది. మహాగఠ్‌బంధన్‌కు 75-101 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీకి 0-5 స్థానాలు, ఇతరులు 2-8 స్థానాల్లో విజయం సాధించవచ్చని అంచనా వేసింది. దైనిక్ భాస్కర్ ఎన్డీయేకు 145-160 సీట్లు, మహాగఠ్‌బంధన్‌కు 73-91 సీట్లు రావచ్చని అంచనా వేసింది. ఎన్డీయేకు 147-167, విపక్షాలకు 70-90 స్థానాలు ఇతరులకు 2-8 స్థానాలు వస్తాయని మ్యాట్రిజ్ అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ కూడా ఎన్డీయేకు 133-148, విపక్షాలకు 87-102 సీట్లు, ఇతరులకు 3-6 వస్తాయని పేర్కొంది. జన్‌సురాజ్ పార్టీకి మాత్రం 0-2 స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉందని తెలిపాయి. మొత్తంగా బీజేపీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ప్రధాన ఎగ్జిట్ పోల్ సర్వేలు పట్టం కట్టాయి. ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి రాబోతోందని తెలిపాయి. మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఈ నాలుగు సర్వేల్లోనూ ఎన్డీయే దూసుకుపోయింది. జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా ప్రకారం ఎన్డీయే 135 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ లో డ్రైనేజ్ లు పొంగి ఇబ్బందులు పడుతున్న బస్తీ ప్రజలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బి బ్లాక్. రైల్వే బ్రిడ్జి పక్కన ఏసుప్రభు మందిరం, మసీదుగల్లి, నల్ల పోచమ్మ గుడి రోడ్డు లో నిత్యం పొంగుతున్న డ్రైనేజీ వాటర్ ప్రతిరోజు వర్షం వచ్చినా రాకున్నా..తెరిచి ఉన్న డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ రింగులు వీధిలైట్లు కూడా వెలగని దుస్థితిలో సమస్యలు తాండ విస్తు న్నాయి. సంబంధిత అధికారుల దృష్టి సారి ంచి దోమల బెడద, ఉదయం పిల్లలు స్కూలు పోవాలంటే నానా ఇబ్బం దులు పడుతున్నారు అని. డ్రైనేజీల కంపులో రోడ్ల పైకి రావా లంటే కాళ్ళ కవర్లు కట్టుకొని వెళుతున్నారు. వృద్ధు లు, షుగర్ పేసెంట్లు కాళ్లు తీవ్రంగా దెబ్బతిని ఆసుపత్రుల పాలవుతున్నారు అని, సత్వరమే ఈ సమస్యలు పరిష్క రించాలని స్థానిక కార్పొరేటర్ జి హెచ్ ఎం సి అధికా రులకీ పత్రికా ముఖంగా బస్తీ వాసులు విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలో శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డిపాల్గొన్నరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అయ్యప్ప ఆశీస్సులు అందరి ఉండాలని దేవున్ని ప్రార్ధించనని అన్నారు. వారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిసరి మహేందర్ రెడ్డి మున్సిపల్ కార్యదర్శి ఏ ఆర్ సాదు యాదవ్ నరసింహారెడ్డి పండుగ వెంకటేష్ జి.ప్రవీణ్ ముదిరాజ్ మరియు యూత్ నాయకులు పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.



## ధారూర్ మెథడిస్ట్ జాతర సందర్భంగా ప్రత్యేక బందోబస్త్ ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపిఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా, ధారూర్ గ్రామంలో నవంబర్ 11 నుండి 16వ తేదీ వరకు జరగనున్న ప్రసిద్ధ మేథడిస్ట్ జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘురాములు, ధరూర్ ఎస్ఐతో సహా సబ్ డివిజన్ అధికారులతో , జాతర నిర్వాహకులతో కలసి ఆయన జాతర ప్రాంగణాన్ని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముగ్గురు డీఎస్పీ లు 8 మంది ఇన్స్పెక్టర్లు,30 మంది ఎస్ఐ లు, 350 మంది పోలీస్ సిబ్బంది తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యంగా, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతర పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ శాఖ అధికారులతో అదనపు సిబ్బందిని, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో కలసి పని చెయాలనీ, జాతరకు వచ్చే భక్తులు అప్రమత్తం గా ఉంటూ, పోలీస్ అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవము





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మంగళ వారం రోజు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండా పూర్ డివిజన్ పరిధిలోగల గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యాశా ఖామాత్యులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయిని శ్రీమతి రిహానాబేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరా బాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎ డ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఆజాద్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు అని అన్నారు. ఆయన బహుభాషా కోవిదుడు (అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ). ఆయన స్వాతం త్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వములో 11 సంవత్సరముల పాటు విద్యా శాఖా మాత్యులుగా కొనసాగి విద్యా సంస్కర ణలకు విశేష కృషి చేశారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథ మిక, ఉన్నత విద్యకు అలాగే 1952 వ సంవత్సరములో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారు. విద్యా శాఖమాత్యులుగా పనిచేసిన తొలి అయిదేళ్ళ కాలంలోనే యు జి సి, ఐ సి సి ఆర్, ఎ ఐ సి టి యు, సి ఐ ఎస్ ఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఖరగ్ పూర్ లో తొలి ఐ ఐ టి ఏర్పాటు చేశారు. వీటితో పాటు సంగీత, సాహిత్య, లలిత కళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీలను నెలకొల్పారు. స్వయం ప్రతిపత్తి సంస్థలైన భారతీయ సాంస్కృతిక సంబంధాల మం డలి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, ఆరట్స్ అకాడమీలను స్థాపిం చారు. చిన్నపిల్లలకు 6 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్బంధవిద్య ఉండాలని, అలానే ముఖ్యంగా బాలికలు విధిగా పాఠశాలలకు వెళ్ళా లని ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆయన హిందూ ముస్లింల ఐక్యతకు కూడా కృషి చేశారు. ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మన దేశ అత్యున్నత పురస్కారమైన భార తరత్న తో గౌరవించి ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయడం జరుగుతుంది. విద్య వలన జ్ఞానము, ధైర్యము, సంస్కా రముల వంటి సుగుణములు అలవడ టంతో పాటు ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక స్థిరత్వం పెరగడం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి కలగటం, పేదరికం నుండి బయటపడటం, సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవడం, మంచి ఆలోచనా విధా నాన్ని పెంపొందించుకునేందుకు, మెరుగైన నిర్ణయాలను తీసుకోవడం వంటి అనేక ప్రయోజనాలు విద్య వలన కలుగుతాయి అని అన్నారు. నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకొని ప్రపంచస్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా రాణించాలంటే కృషి, పట్టుదల, ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుం టున్నారు. అవసరమైనంత వరకే అంత ర్జాలాన్ని ఉపయోగించుకోవాలి అని సూచించారు. చెడు అలవాట్లకు (ధూమ పానం, మద్యపానం, మాదకద్రవ్యాల విని యోగం) దూరంగా ఉండాలి. పౌష్టికా హారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. నిత్యము పుస్తక పఠనం చేయాలి. చక్కని చేతి వ్రాత కలిగి ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరా స్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ ఐ ఆర్ ఎస్, అధ్యాపకులు జి.రాములు, జి.హన్మంతు, కె.మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరా మకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో గంజాయి అమ్మే వారికి గంజాయి సేవించే వారికి ఇల్లు కిరాయికి ఇవ్వొద్దు....

### గంజాయి నిర్మూలనకు గళమెత్తిన జగద్గిరిగుట్ట వాసులు.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

గంజాయిలేని సమాజం నిర్మిద్దామని జగద్గి రిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావే శంలో జగదీగుట్ట అన్ని బస్తిల గంజా యిలేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగదీగుట్ట అన్ని బస్తిల కమిటీల నాయ కులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై గంజాయి కి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరి గింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తి కమిటీల నాయ కులు ముక్తకంఠంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో గంజాయి నిర్మూలన కోసం కలిసి పనిచేద్దామని, జగద్గిరిగుట్టలో గంజా యిఅమ్మా లనుకునే వారికి, సేవించాల నుకునే వారికి జగద్గిరిగుట్టలో కిరాయిలకు ఇవ్వద్దని, ఒకసారి గంజాయి కేసులో పట్టుబడితే జగద్గిరిగుట్ట నుండి బహిష్కరిం చాలని అన్నారు. అన్ని బస్తీలలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి బస్తీ ప్రజలను చైతన్యవంతం చేయాలని నేడు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు బస్తీ కమిటీ ఆధ్వ ర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో మానవ హారాన్ని వేలాది మందితో ఏర్పాటు చేయా లని ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో గంజాయి రహిత సమాజం నిర్మించడం కోసం ప్రజలంతా ఏకం కావా లని గంజాయి వ్యతిరేక కమిటీ నిర్ణయి ంచడం జరిగింది.ఈ సమావేశంలో నాయ కులను ప్రవీణ్ ఆహ్వానించగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన సీనియర్ నాయకుడు యేసు రత్నంమ ఒడల కార్యదర్శి స్వామి, సహాయ కార్య దర్శిలు హరినాథ్, రాములు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు గణేష్, యువజన



నాయ కులు సాయి పంతుల, పవన్ రెడ్డి, జనసేన సతీష్, బిజెపిహనుమంతు చారి, రాజు యాదవ్, ప్రజానాట్యమండలి బాబు, ఏఐటీయూసీ శ్రీనివాస్, దుర్గయ్య, సదా నంద, శ్రీనివాస్ నగర్ ఖయ్యూం,సీనియర్ జర్నలిస్ట్ తొండ వెంకట్, లెనిన్ నగర్ సదానందం, వనం రాజు, జీవి శ్రీనివాస్, రవీందర్ గౌడ్, మైసమ్మ నగర్ బసప్ప, రవి, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి,కృష్ణ గుడ్ మార్నింగ్ మురళి, సూరారం కాలనీ అధ్యక్షుడు సందీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణి, విశ్వబ్రాహ్మణ సంఘం మనోహర్ చారి, దిన బందు కాలనీ ప్రవీణ్, అంజ య్య నగర్ వెంకటేష్, హెల్పింగ్ హాట్స్ హెల్పింగ్ హార్ట్స్ విజయ్, రాజు ఇమామ్ నరసింహ సామిల్ నరసింహారెడ్డి శ్రీనివాస్ సుంకిరెడ్డి అన్ని బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుప త్రిలో చికిత్స పొందిన కొండా సుజాత, ఎరగాంధండ్ల వంశీ, రెడ్డి సత్యనారాయణ, నీరుడు ఓంప్రకాష్, మర్గం శంకర్, కొట్టె సులోచన గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా



నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజా పాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్య మంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహా గార్లు కార్పొ రేట్ రంగంలో వైద్యం అందించడంతో పా టు వైద్యనికి అయినా ఖర్చులు సిఎం ఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో దూలపల్లి మాజీ కౌన్సిలర్ బైరి శివకుమార్ గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బాలప్ప, యాం సాగర్, ఉలిపి శ్యామ్, అరుణ్ కుమార్, రఘు గౌడ్, సంపత్, కృష్ణ, కృష్ణమ నాయుడు, కృష్ణారెడ్డి, మరియు లబ్దిదారులు, నియోజ కవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి అందెశ్రీ కి ఘనమైన నివాళులు

## కవి లేకపోయినా ఆయన రాసిన పాటలు ఆచంద్రార్కం నిలుస్తాయి.కవయిత్రి కొమ్ము వరలక్ష్మి.

**నీలగిరి వార్తహుజూర్ నగర్**

అణచివేతను నిలేసి,నిగ్గదీసె ప్రజా కవి, పాలకుల గుండెల్లో పదునైన అక్షరమై తెలంగాణ ఉద్యమంలో తన పాటతో ఉరూతలూగించి 'జననీ జయ కేతనమని' ప్రజా చైతన్య గీతికై అసమానతలకు తల వంచని ధీరోధాత్తునివై ముక్కోటి గొంతు కులను ఏకం చేసే రాష్ట్ర గీతానీవై, ఆవేశాన అగ్గిపిడుగువై,కలం పేరుతో అందెశ్రీవై, ఎన్నో రకాల పాటలతో పల్లె పదాలతో,బాణీలు కట్టి ఆశు కవిగా పేరు పొందిన అందెశ్రీ అని కవియిత్రి కొమ్ము వరలక్ష్మి,జాయింట్ డైరెక్టర్ సరోజిని కవి అందెశ్రీ పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.అనంతరం వారు మాటాడుతూ నిజామాబాద్ వెళ్ళినప్పుడు శృంగేరి మటం స్వామి శంకర్ మహరాజ్ ఆయన ఆశువు గీతాలను విని ఆశ్చర్యపడి నీవు శ్రీతో సమానుడివని అందెశ్రీ అని పేరు పెట్టారని,అదే పేరు ఆయనకు చిరస్మరణీయం అయిందని అన్నారు. వరంగల్ జిల్లా జనగాం తాలూకా లోని రేబర్తి గ్రామంలో 1961 జులై 18న, జన్మించారని,భార్య మల్లుబాయి, కుమార్తెలు వాకులమ్మ,వెన్నెల,వేకువ, కుమారుడు దత్తు ఉన్నారని, చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ఆ గ్రామంలో మల్లారెడ్డి పటేల్ వద్ద పెరిగి నాలుగవ తరగతి వరకు చదువుకుని చిన్న వయసులో పశువుల కాపరిగా పనిచేశాడని,హైదరాబాదులో తాపీ మేస్త్రిగా పనిచేసారని,బతుకంటే బడి చదువు అనుభవమే దాని గురువా అన్న చందంగా కొత్త పాటలు రాస్తూ,రాయగానే పత్రిక కార్యాలయాలకు వచ్చి మిత్రులను కలిసి కొత్త పాటను వినిపించేవాడని తెలిపారు. ఆయన సాహితి ప్రపంచంలో ఎదుగుతూ ఒదిగి ఉండేవారని,సాహితీ సభలో వేదికపై కూర్చోకుండా కవుల మధ్య గడుపుతూ తన కవిత్వాన్ని వేదికపై వినిపించే సందర్భంలో ఈ సెల్ఫోన్లో ఎలా చదువుతారో ఏమో ఆఫ్ అవుతా ఉంటది అంటూ చిరునవ్వుతో తాను ఎప్పుడు తెల్ల కాగితం పైనే కవితలను రాసుకుని చదువు తాను అనే సందర్భాలు ఉన్నాయని,ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి ఉండేది, గొప్ప కవి,మేధావి,సరస్వతి పుత్రుడు అందెశ్రీ ప్రజల పోరాటాలు, కోరికలను అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచాడని, చదువు లేకపోయినా చైతన్య గీతాలు రాశాడని,తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర సాధనలో ప్రజల గొంతుకై నిలిచాడని, తెలంగాణ జానపదమే తోబుట్టువుగా నిలిచిందని అన్నారు.ఖమ్మం కోర్టులో 1556 రోజుల పాటు జయ జయహే గీతాలు ఉద్యమ సమయంలో జయ జయహే తెలంగాణ గీతాన్ని ఖమ్మం జిల్లా కోర్టులో న్యాయవాదులు ఏకంగా 1556 రోజుల ఆలపించారని,ఉద్యమం సమయంలో 10 గంటలకు కోర్టులో ఈ గీతాన్ని ఆలపించి విధులకు హాజర య్యేవారని, న్యాయవాదులు 2019 లో ఖమ్మం కోర్టులో అందెశ్రీ ని ఘనంగా సత్కరిం చారని,కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరి ంచిందని,ఎర్ర సము ద్రం సినిమా కోసం 'మాయ మవు తున్న డమ్మా మనిషన్న వాడు మచ్చు కైనను లేడు చూడు మానవత్వం లేని వాడు'అని మనిషి ఎలా మార్పు చెందుతున్నాడో అని పాట రాశాడని,వాషింగ్టన్ డీసికి చెందిన అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ సంస్థ గౌరవ డాక్టరేట్ తో పాటు లోక కవి అని బిరుదు,2014 ఫిబ్రవరి న సత్కరించిందని,తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల పురస్కారం అందజేసిందని, 2017 రావూరి భరద్వాజ సాహిత్య పురస్కారం,2022 లోకనాయక్ పురస్కారం అవార్డులు ఆయన ప్రతిభకు పట్టం కట్టాయని,ఆయన కవిత్వం బడి పుస్తకాల్లో చోటు దక్కిందని,ఇక తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవిగా వాగ్గేయకారుడిగా అమోఘమైన పాత్ర సాహిత్య ప్రస్థానం, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ తెలంగాణ గీతం,తెలంగాణ చరిత్ర ఖ్యాతి జనాల గుండెల్లో నిక్షిప్తమై తెలంగాణ అస్తిత్వంతో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు.కవిలోకం కంటతడి నీ కలం పేరు ను అందెశ్రీ గా మార్చుకుంటివి,ఇపుడు కలమే మో కథలనంటుంది,నీవు లేవు అనే అక్షరాలు రాయలేక అక్షరాల కూర్పుకు అందెశ్రీ



లేదు అనే ఆర్ద్రతతో కవి మనసు ముక్కలైందని,ఎందుకయ్యా అర్ధాంతరంగా వెళ్ళిపోయావు,మా కవి కులాన్ని ఏకాకు లను చేసి కవిలోకానికి తీరని దుఃఖాన్ని మిగిల్చావు,ఆవేదనతో తల్లడి ల్లుతున్నము, కళామతల్లికి దూరమై అందనంత దూరాలకు చేరువైన నీవు అజరామరం. సాహిత్య లోకంలో నీవు ఎవరెస్ట్ కన్నా ఎత్తైన శిఖరం.కవికి ఉండొచ్చు మరణం. కవి కలానికి కాదు అని రాష్ట్ర గీతంతో సదా నీ పాటను తలుచుకుంటూ శాశ్వ తంగా ప్రజల హృదయాల్లో చెరగని స్థానాన్ని నిలుపుకున్నారని కీర్తించారు.

# అంగరంభ వైభవంగా హరిహరసుత శ్రీ అయ్యప్ప నగర సంకీర్తన

## భక్తి తన్మయత్వంతో చిందులు వేసిన అయ్యప్ప,శివ స్వాములు.

**నీలగిరి వార్తహుజూర్ నగర్**

పరమ పవిత్రమైన కార్తీకమాస పర్వదినాన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 41 రోజులు మాల ధరించి దీక్షబూనిన అయ్యప్పలు మంగళవారం హరిహర సుతుని నగర సంకీర్తన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కొండల కొండల నున్నావు అయ్యప్ప స్వామి అంటూ అయ్యప్ప స్వామి భక్తి పాటలుతో భజనలు చేస్తు నగర సంకీర్తన చేస్తుంటే భక్తుల హృదయాలు పులకరించాయ.పండ్ల హుస్సేన్ గురుస్వామి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ప్రధాన పురవీధుల్లో కోదాడ రోడ్ లోని స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం నుండి శివాలయం వరకు నగర సంకీర్తన కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఊరేగింపును భక్తులు తిలకించి,కొబ్బరి టెంకాయలను కొట్టి తమ భక్తిని చాటుకున్నారు.దేవతామూర్తుల వేషధారణతో జరిగిన కార్యక్రమం పట్టణ ప్రజలను,భక్తులనుఆకట్టుకుంది.మణికంఠ స్వాములు,అయ్యప్పలు స్వామివారి సేవలో పాల్గొని భక్తి పాటలకు నృత్యాలతో అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో సి.ఎస్.సురేంద్ర గురుస్వామి, వెంకట నారాయణ గురుస్వామి,గొట్టె రాము, గురుస్వామి పెండ్యాల నాగేందర్,అట్లూరి హరిబాబు స్వామి,సంపంగి నర్సింహ స్వామి, పుల్లయ్య గురుస్వామి,గురులింగం స్వామి,చిట్టిప్రోలు నాగేశ్వరరావు స్వామి,శివ స్వాములు గొట్టె కిరణ్ స్వామి,జక్కుల నరేందర్ స్వామి, పెద్ద సంఖ్యలో శివ స్వాములు,అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.





# తల్లిని కోల్పోయిన చిన్నారి కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం

## మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కృష్ణ

**దేవరకొండ నీలగిరి వార్త**

తల్లిని కోల్పోయిన చిన్నారికి ఆర్థిక అవసరాలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కృష్ణ దేవరకొండ పట్టణంలో మానవత్వాన్ని చాటిచెప్పిన స్ఫూర్తిదాయక ఘటన వెలుగుచూసింది. దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన అనిత అనే గృహిణి ఇటీవల కాలేయ క్యాన్సర్‌తో కన్నుమూసి, చిన్నారి భవిష్యత్తు అనిశ్చితిలో నిలిచిపోయిన విషయం స్థానికంగా దిగ్భ్రాంతిని కలిగించింది. తల్లిని కోల్పోయి ఆదరాభావం లేక నిలిచిన ఆ పాప పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రముఖ వైద్యుడు డా. కృష్ణ ఆ పాపకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు.వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా భావించిన ఆయన, సంజీవని హాస్పిటల్ తరఫున రూ.10,000 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో ఆపాపకు అందించి ఆదుకున్నారు. వైద్య సేవను కేవలం వృత్తిగా కాకుండా ఒక సమాజ బాధ్యతగా భావించే తన నిబద్ధతను ఆయన ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు.అనేక రకాలుగా పేదప్రజలకు తన వంతు సహాయం అందించే డా. కృష్ణ ఇంతకుముందు కూడా పేదలుకు, సహాయం కోరే కుటుంబాలకు శక్తివంచనలేక సహాయం చేస్తూ దేవరకొండ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.ఈ సందర్భంగా డా. కృష్ణ దాతృత్వాన్ని పట్టణంలోని పలువురు ప్రముఖులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, సేవాసంస్థల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# బాల్య విముక్త్ భారత్ పోస్టర్ ను ఆవిష్కరించిన పంచాయతీ సెక్రెటరీ శ్రవణ్

## బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలి : ఆశ్రిత ఫౌండేషన్ కార్యకర్త జి కవిత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 11**

వేములపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ లో "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" " అశ్రీత స్వచ్ఛంధ సంస్థ "ఆధ్వర్యంలో బాల్య వివాహలకు వ్యతిరేకంగా 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా రూపొందించిన "బాల్య విముక్త్ భారత్ " పోస్టర్ పంచాయతీ సెక్రటరీ శ్రావణ్ కుమార్ ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బాల్యా వివాహ "నిరోధక చట్టం 2006 " ప్రకారంగా 18 సంవత్సరాలు అమ్మాయికి, 21 సంవత్సరాలు అబ్బాయికి నిండ కుండా వివాహం చేసినట్లయితే చట్ట ప్రకారం 1లక్ష రూపాయల జరిమానా 2 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. అలాగే పెళ్ళికి సహకరించే పూజారి, పెళ్లి పెద్దలతో పాటుగా , క్యాటరర్లు, బ్యాండ్ బజావాలాస్, హాల్వాయి, ప్రింటర్లు వీరందరూ కూడ నేరం కిందిక పరిగనింప బడతారన్నారు, బాల్య వివాహాలు జరగకుండ సహకరించ వలసిన భాద్యత సమాజం లో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అశ్రీత సంస్థ సామజిక కార్యకర్త జి కవిత తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పుట్టల మధు, ఉపాధ్యక్షుడు గుడు గుంట్ల కిరణ్, వంశీ, ప్రధాన కార్యదర్శి, సంజయ్, చరణ్, సభ్యులు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్రంలో సెక్యూరిటీ సిబ్బంది విస్తృత తనిఖీలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రత కు అధిక ప్రాధాన్యం ఇస్తూ తనిఖిలు చేశారు. తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతమైన ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులకు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదార్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.



# పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

**నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 11:**

మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అధ్యక్షతనతో రైతులకు ఆయిల్ పామ్ గురించి పెంపుడు విధానం కాపు విధానం కాపు వచ్చిన తర్వాత అమ్ముకునే విధానం గిట్టుబాటు ధర అంశాలను రైతులకు వివరించడం జరిగింది ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ బీసీలకు 90% సబ్సిడీ ఓసీలకు 80% సబ్సిడీ వస్తుంది కాబట్టి రైతులు ఈ కార్యక్రమాన్ని విన్న తర్వాత ఆలోచించి ఆయిల్ పామ్ సాగు చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో ఏవో బి,శివ కో-ఆపరేటివ్ సబ్ రిజిస్టర్ శివ మానిటరింగ్ ఆఫీసర్ శరత్ సిఈఓ నితీష్ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

## పదోన్నతి సాధించిన ముసిని అర్చన కు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తూ వీఆర్వో ఉద్యోగం సాధించి అటునుండి జూనియర్ అసిస్టెంట్ గా నాగార్జునసాగర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్గా దేవరకొండ మునిసిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ముసిని అర్చన వేణు పద్మశాలి సమాజానికి ఆదర్శంగా నిలిచిందని దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చేరుపెల్లి జయలక్ష్మి అన్నారు. దేవరకొండ పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించి మరిన్ని పదోన్నతులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చేరుపెల్లి జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గంజి యాదమ్మ, కోశాధికారి సంగిశెట్టి జోత్స్న, సిరందాసు పావని ,పున్న శైలజ, గుర్రం విజయలక్ష్మి, చిలువేరు నిర్మల, మునగపాటి చంద్రకళ , గంజి యాదేశ్వరి , పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, సిరందాసు వెంకటరమణ, చేరిపెల్లి వినయ్ , ముష్మి వేణు, తదితరులు పాల్గొన్నారు.



# యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మెండే సైదులు యాదవ్

## శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ అధ్యక్షులు చిమట యర్రయ్య యాదవ్.

**నీలగిరివార్త/మిర్యాలగూడ/నవంబర్ 11**

అఖిలభారత యాదవ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మెండె సైదులు యాదవ్ ను మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు చిమట ఎర్రయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెండె సైదులు యాదవ్ నియామకానికి సహకరించిన జిల్లా అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,పిల్లి రామరాజు యాదవ్, సోమనబోయిన సుధాకర్ యాదవ్, లోడంగి గోవర్ధన్ యాదవ్,ఎల్వి యాదవ్ లను అభినదించారు. రానున్న రోజులలో జిల్లా వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి యాదవ అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.



# విద్యుతోటే పేదరికం నుంచి శాశ్వత విముక్తి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:**

విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని,11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారత రత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి, క్షయ, సుఖ వ్యాధులపై అవగాహన వై ఆర్ జి కేర్ కార్యక్రమం

**ముదిగొండ, నవంబర్ 11: నీలగిరి వార్త.**

వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో ముదిగొండ గ్రామంలో హెచ్ఐవి, క్షయ (టీబీ), సుఖ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కె. నందిని మాట్లాడుతూ, "హెచ్ఐవి ప్రధానంగా సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూదుల వాడకం, అలాగే హెచ్ఐవి సోకిన తల్లి ద్వారా పుట్టిన శిశువుకి వ్యాపిస్తుంది" అని తెలిపారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, లింక్ వర్కర్ సౌజన్య, అంగనవాడి సిబ్బంది, గ్రామస్తులు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.




## "మతం కాదు మనసే ముఖ్యం" అన్నదానికి నిదర్శనం అయ్యప్ప భక్తుల సేవలో ముస్లిం దంపతులు

**ముదిగొండ, నవంబర్ 11: నీలగిరి వార్త..**

మతం మనుషులను వేరు చేయదని, భక్తి మానవత మాత్రమే కలుపుతాయని నిరూపిస్తూ న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముస్లిం దంపతులు సయ్యద్ రిజ్వాన్, నహేద అయ్యప్ప స్వాముల పట్ల భక్తి భావంతో సేవా కార్యక్రమం నిర్వహించడం విశేషం. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బోసుబొమ్మ సెంటర్ వద్ద అయ్యప్ప భక్తుల సమక్షంలో వీరు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భగవంతుడి పట్ల విశ్వాసం, సమాజానికి ప్రేమ, మానవతా విలువల పట్ల అంకితభావంతో ఈ కార్యక్రమం చేపట్టారు. మత భేదాలను అధిగమించి అందరికీ ఐక్యసమాజం సృష్టించాలనే సంకల్పంతో రిజ్వాన్%–%నహేద దంపతులు చేస్తున్న ఈ సేవా యజ్ఞం భక్తులకు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది. భక్తులు ప్రశంసిస్తూ ు "ఇదే నిజమైన భారతీయత%ౌ% మతం కాదు, మనసే ముఖ్యం" అని అన్నారు.



## రైతు కుటుంబానికి గ్రూప్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**ముదిగొండ, నవంబర్ 11, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామానికి చెందిన రైతు గుండెపోగు పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆయన భార్య సులోచనకు ప్రభుత్వం తరఫున రూ.50 వేల గ్రూప్ ఇన్సూరెన్స్ చెక్కు ముదిగొండ సహకార సొసైటీ కార్యాలయంలో అందజేశారు. చెక్కును సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ భాషా, సిబ్బంది జానీమియా, శ్రీను, వీరప్రసాద్, లక్ష్మయ్య, సతీష్, మధు, రమ్య, దీపిక పాల్గొన్నారు. పుల్లయ్య కుటుంబానికి సహాయం అందించడం పట్ల గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు.



## వెంకటాపురంలో పైలాన్ నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

**ముదిగొండ, నవంబర్ 11, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర గుర్తుగా నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పరిశీలించారు. ఆయనతో పాటు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పైలాన్ పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పసుపులేటి దేవేందర్, మండల నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల బాలచందర్, ఉపాధ్యక్షుడు గంట వెంకట్రావు, మాదాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పునూరి వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు కందుల శంకరయ్య, గోకినపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు మీగడ నాగేశ్వరరావు, పమ్మి కాంగ్రెస్ నాయకుడు శివ, గ్రామ నాయకులు కట్ల సత్యనా రాయణ, పుల్లయ్య, గంట శ్రీను, ఎస్.కె. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు పైలాన్ నిర్మాణం గ్రామానికి గౌరవప్రద గుర్తుగా నిలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పట్ల కట్టుబడి ఉందని తెలిపారు.



## పేదలకు ఆరోగ్య భరోసా!

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ

### 83 మందికి రూ. 29 లక్షల సహాయం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:**

పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.



## అయ్యగారిపల్లి బాణాపురం తండా బీటీ రోడ్డు పనుల పరిశీలన

**ముదిగొండ, నవంబర్ 11, నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేసిన అయ్యగారిపల్లి నుండి బాణాపురం తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా ఓబీసీ కమిటీ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మేడేపల్లి సొసైటీ అధ్యక్షుడు సామినేని వెంకటేశ్వరరావు, ముదిగొండ సొసైటీ అధ్యక్షుడు తుపాకుల యలగొండస్వామి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వల్లూరి భద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పసుపులేటి దేవేంద్రం, సీనియర్ నాయకుడు ఇలవల పుల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, 5వ జోన్ ఇంచార్జ్ వీర రాఘవులు, అయ్యగారిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె. మైసూర్ అలీ, నాలుగవ జోన్ సోషల్ మీడియా ఇంచార్జ్ కొండపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది, ప్రజలకు పెద్ద సౌలభ్యం కలుగుతుంది" అన్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.






## బాణాపురంలో పచ్చ సీతారామయ్య నూతన గృహప్రవేశం ప్రముఖ నేతల హాజరు

**ముదిగొండ, నవంబర్ 11: నీలగిరి వార్త.**

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన పచ్చ సీతారామయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం గ్రామంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్మన్, మధిర ఇన్చార్జ్ లింగాల కమల రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పొట్ల ప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంక మల్లయ్య, మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు, యాదవ సంఘం అధ్యక్షుడు దన్యాకుల వీరస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి బిక్షం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే కాజా, మాజీ సర్పంచ్లు శ్రీను, లింగస్వామి, లాలయ్య, మల్లారం రమేష్, గంధసిరి మాజీ సర్పంచ్ గురుమూర్తి నాగార్జున శంకర్ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అతిథులు సీతారామయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థులు, బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా యువజన ఉత్సవాలు

### జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ రెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్11:**

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. 29 వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలను 850 మంది యువ కళాకారులతో జిల్లా స్థాయి కళాకారుల ఎంపికలను విజయవంతంగా నిర్వహించినట్లు యువజన, క్రీడల అధికారి అన్నారు. స్వామీ వివేకానంద చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. జానపద నృత్యం గ్రూప్ ఫోక్ డ్యాన్స్, జానపద గేయాలు గ్రూప్ ఫోక్ సాంగ్, వ్యాస రచన, పోస్టర్ తయారీ, వ్రకృత్వ పోటీలు, కవిత్వం, ఇన్నోవేషన్ మొదలగు అంశాలలో ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్, న్యాయ నిర్ణేతలు విచ్చేసిన జాన్, మాలతీ నాయుడు , ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ లెక్చరర్లు కే. రవికుమార్, ఐ. కిరణ్ కుమార్, కే. మధు, బి. శ్రీనివాస్, జి. వీరన్న, యువజన సంఘాల సమితి అధ్యక్షులు ఉమాశంకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిద్రావస్థలో రోడ్లు భవనాల శాఖ, సామాజిక స్ఫూర్తితో శ్రమదానం చేసిన ట్రాఫిక్ పోలీసులు

### ప్రజలచే ఔరా అనిపించుకున్న కాజీపేట ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాజీపేటలోని ఫాతిమా బ్రిడ్జ్ పై వున్న రోడ్డుపైన వాహనదారులకు ప్రమాదకరం మారటమే కాక ఈ మార్గంలో ట్రాఫిక్ పలు మార్లు అంతరాయం కలిగింది దీనిపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో కాజీపేట ట్రాఫిక్ పోలీసులు ముందుండి ఫాతిమా బ్రిడ్జ్ పై పడిన గుంతలను సిమెంట్ మిక్సర్ సహాయంతో రోడ్డు మరమ్మత్తు చేయడంతో వాహనదారులు సంతోష వ్యక్తం చేశారు.



# తెలంగాణ మట్టి వాసనే అందెశ్రీ కవిత్వం

## టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ

### ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీకి ఘన నివాళులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:**

తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వమని టియూ డబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రచయిత, కాలమిస్ట్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో కె.రాంనారాయణ మాట్లాడుతూ నిరుపేద, నిరక్షరాస్యుడైన అందెశ్రీ గొర్రెల కాపరి నుండి ప్రజాకవిగా ఎదిగాడని అన్నారు. పల్లె జీవితంలోని కన్నీళ్లు, కష్టాలు, ప్రకృతిలో మార్పులు, మనుషుల బాధలను లోతుగా గమనించడం, అనుభవించడం ద్వారా అందెశ్రీ సహజసిద్ధమైన, హృదయాన్ని కదిలించే ఆసు కవిత్వంతో అతితక్కువ సమయంలోనే ప్రజాకవిగా ఎదిగారన్నారు. తన పాటలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాంక్షను రగిల్చి లక్షలాది మందిని ఉద్యమ చైతన్యం వైపు నడిపించారన్నారు. ఆయన రాసిన జయజయహే తెలంగాణ' గీతం రాష్ట్ర గీతమైందన్నారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి



చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, సహాయ కార్యదర్శి శివాజీ, నాయకులు మందా వెంకటేశ్వర్లు, టి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఐకాన్ బెస్ట్ సింగర్ అవార్డు 2025

### హనుమకొండ జిల్లా నివాసి రహిమ మహమ్మద్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భాషా సంస్కృతిక శాఖ సౌజన్యం తో జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ సంస్థ చైర్మెన్ శ్రీనివాస్ రాజు ప్రగతి ఫౌండేషన్ సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సామాజిక సేవ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సమాజ సేవకులకు.కవులకు. కళాకారులకు ఘనంగా సన్మానం సత్కారం చేయడం జరిగింది.అందులో భాగంగా హన్మకొండ జిల్లా నుండి నన్ను కూడా ఎంపిక చేసి ఇంటర్నేషనల్ ఐకాన్ బెస్ట్ సింగర్ అవార్డు -2025. అవార్డు తో పాటు ఘనంగా సన్మానం సత్కారం.మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాజ్యసభ సభ్యుడు బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ అవార్డు కి ఎంపిక చేసిన సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు



# సామినేని హంతకుల అరెస్టు చేయాలి

## డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి

### రాజకీయ కక్ష్యలతోనే హత్య కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:**

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్య దర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని... ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు.

**రాజకీయ కక్షతోనే హత్య**

రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశాను.. అని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్ధ నాయకుడు, వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా



పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడు లో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

# ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### పాలిటెక్నిక్ జెఏసీ ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రిన్సిపాల్, శాఖాధిపతి, ఆఫీస్ సూపరిండెంట్స్, హాస్టల్ మేనేజర్స్ పోస్టులు ఖాళీగా ఉండి అదనపు భాధ్యతలతో ఆయా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, మరోవైపు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయా సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోవడం కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున విద్యార్థుల, ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి సంబంధిత సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేయాలని, తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తోడ్పడాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసీ రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ మంగళవారం రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాట్లాడుతూ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థి జెఏసి నాయకులు దొడ్డిపల్లి కుమార్, పూదరి శ్రీకాంత్ పటేల్, బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

### అందెశ్రీ లేని లోటు ప్రజానీకానికి తీరనిలోటు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అందెశ్రీ టియుడబ్ల్యు జే జిల్లా కార్యదర్శి చిర్రా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 11:**

ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మృతి యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటును మిగిల్చిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో గల అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అందెశ్రీకి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవి, సాంబశివరావులు మాట్లాడుతూ.. చదువు రాకపోయినప్పటికీ అద్భుతమైన తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత



మనందరిపై ఉందని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, వనం నాగయ్య, మందుల ఉపేందర్, కలవకొలను హారీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు, సతీష్, హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# పారదర్శకంగా కోతుల టెండర్ నిర్వహణ

### అధికారుల సమక్షం లో తెరచిన టెండర్ బాక్స్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పారదర్శకం గా కోతుల టెండర్ నిర్వహణ ప్రక్రియను పూర్తి చేసినట్లు అదనపు కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు నగరం లో కోతులను పట్టుకోవడానికి బాక్స్ టెండర్ ప్రక్రియ టెండర్ ను ఆహ్వానిస్తున్నట్లు షరతులతో (కండిషన్స్) తో కూడిన ప్రకటన గతం లో ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణం గా ఖాజీపేట, కాశీబుగ్గ రెండు సర్కిల్స్ పరిధి లో నిర్వహించిన టెండర్ ప్రక్రియ లో శివయ్య అను అతను ఒక కోతిని పట్టుకోవడానికి రూ.520 అని అతను సమర్పించిన దరఖాస్తులో పేర్కొనగా అతి తక్కువ గా ఇతను మాత్రమే సూచించడం జరిగినందు వల్ల రెండు సర్కిల్ లకు చెందిన కోతులను పట్టుకునే టెండర్ లో ఇతనే తక్కువ కు కోడ్ చేయడం వల్ల రెండు అతనికే దక్కడం జరిగిందని మొత్తం ప్రక్రియ సిఎంహెచ్ఓ, ఎస్ఈ,వెటర్నరీ డాక్టర్, ఎం హెచ్ ఓ ఈఈ సూపరిండెంట్ ల ఆధ్వర్యం లో పారదర్శకం గా నిర్వహించినట్లు అదనపు కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ఈ సత్యనారాయణ వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు ఏం హెచ్ ఓ డా.రాజేష్ సుపర.



# వల్లభి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు ఉపశమనం

**ముదిగొండ, నవంబర్ 11, నీలగిరి వార్త .**

ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ఐకెపి మరియు డీసీఎంఎస్ ఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ముదిగొండ సహకార సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పసుపులేటి దేవేంద్రం, చింతకానిముదిగొండ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పరసగాని తిరుపతిరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వల్లూరి భద్రారెడ్డి, జోన్ ఇంచార్జ్ వడ్డెల్లి వీరరాఘవులు, జోన్ చర్చ్ పందిరి అంజయ్య, వల్లభి మాజీ సర్పంచ్ బిచ్చల బిక్షం, మాజీ ఎంపీటీసి చిమ్మసత్తి ఎల్లయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలూరు భాస్కర్ రావు, జోన్ ఇంచార్జ్ పిల్లట్ల రాఘవ, మండల యువ నాయకుడు బోయినపల్లి చంటి, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గువ్వల సంగీతరావు, యువ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చల అన్వేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే గుడిసాహెబ్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వట్టికూటి ఉపేంద్ర, వల్లభి బీసీ సెల్ అధ్యక్షుడు కాకర్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సమయానికి కొనుగోలు చేస్తేనే నిజమైన రైతు సంక్షేమం సాధ్యమవుతుందని




తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ పరిధిలో ముందస్తుగా బిర్యాని పాన్ షాపు నిర్వాహకులను.

### బైండోవర్ చేసిన మిల్స్ కాలనీ పోలీసులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తుగా ఎటువంటి గొడవలు జరగకుండా బిర్యాని హొటల్స్,పాన్ షాప్స్ నడిపిస్తున వారిని ఎమ్మార్వోకు బైండ్ ఓవర్ చేసిన మిల్స్ కాలనీ పోలీసులు.నిత్యం గొడవలకు కరణం అవుతున్నటువంటి పలు షాప్స్ లా యాజమాన్యులను మందలించిన మిల్స్ కాలనీ పోలీసులు.మరల ఇదేవిధంగా పునరావృతం అవుతూ లేదా అర్ధరాత్రి సమయంలో షాప్స్ లా వద్ద ఏదైనా గొడవలు జరిగినా కూడా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ తెలియజేశారు.



## 40వ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలపై బల్దియా అధికారులు 23 వరకు పరిష్కరించకపోతే

### 24న ధర్నా కార్యక్రమం ప్రజలతో కలిసి బల్దియా కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతాం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



40వ డివిజన్ ప్రజలకు నమస్కారం ఉప్పరోని కుంట వద్దగల బాక్స్ డ్రైన్ అసంపూర్తిగా నిర్మాణం జరిగినందులకే ఉర్సు హిందూ స్మశాన వాటిక తాళ్ల పద్మావతి కాలేజీ డీకే నగర్ ఉప్పరోని కుంట కొత్త కుమ్మరి వాడలు విపరీ తంగా వర్షంలు కురవడం వల్ల మునిగి పోతున్నాయి ఉర్సు హిందూ స్మశానవాటికలోకి ప్రతిరోజు మురుగునీరు చేరుకుంటుంది దీనివల్ల అంత్యక్రియలు సజావుగా జరపలేకపోవుచున్నందుకు చాలా బాధగా ఉంది టౌన్ ప్లానింగ్ అధికారులు నవంబర్23 తారీకు వరకు మార్కింగ్ ఇవ్వనిచో వరంగల్ మహానగర పాలక సంస్థ ముందు రాజకీయాలకతీతంగా ఎటువంటి పార్టీ జెండా లేకుండా ప్రజా ధర్నా చేపట్టుతానని తెలియజేస్తున్నాను ఈ ప్రజా ధర్నా కార్యక్రమానికి డివిజన్లోని ప్రజలందరూ హాజరై అధికారులకు కనువిప్పు కలిగే విధంగా వ్యవహరించాలని కోరుకుం టున్నాను ముఖ్యంగా ఉర్సు హిందూ స్మశాన వాటిక పరిధిలోకి వచ్చు ప్రజలు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది కొన్ని కుల సంఘాలు 24వ తారీఖున తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్య వాదాలు తెలియ జేస్తున్నాను.

## పేద విద్యార్థులకు గంట రవికుమార్ ఫౌండేషన్ అండ

### విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు.

### జి ఆర్ కె ఫౌండేషన్ నుంచి చెల్లింపుకు ముందుకు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు జి ఆర్ కె ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈమేరకు వరంగల్‌లోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే 60 మంది టెన్త్‌క్లాస్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తూ ఫౌండేషన్ నుంచి చెక్కును అందించారు. ఈ సందర్భంగా జి ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమవంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రేరణగా తీసుకున్నట్టు వెల్లడించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని గంట రవికుమార్ ఆకాంక్షించారని, చదవుకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థుల్ని ఆదుకునేందుకు తనవంతు సహకారం చేస్తానని, జి ఆర్ కె ఫౌండేషన్ కూడా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. శివనగర్ పాఠశాల టెన్త్ విద్యార్థుల ఫీజు చెల్లించేందుకు సంబంధిత చెక్కును పాఠశాల హెచ్ఎం నరేందర్‌కు అందించినట్టు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 8, 9, 10వ తరగతులు చదివే పేద మరియు ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ కి శ్రీకారం చుట్టారని జి ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్, పాలకుర్తి విక్రమ్ గౌడ్, కాళీ రాజు గార్లు పాల్గొన్నారు.



## కొణిజర్లలో శతాబ్ది సభ ప్రచారం

**నీలగిరి వార్త వైరా బీ/ (కొనిజర్ల) డిసెంబర్ 26**

ఖమ్మంలో జరిగే సిపిఐ 100 ఏళ్ల ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ. మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో సిపిఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉత్సవాల సభ నిర్వహణ కోసం నిధులు సేకరణ కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు. మండల సెక్రెటరీ గడల భాస్కరరావు. మాజీ సర్పంచ్ కట్ల సత్యం .తదితరులు పాల్గొన్నారు.



## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మల్లేశం ను

### మర్యాదపూర్వకంగా కలిసిన పూల బొకేతో సత్కరించిన వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక కమిటీ సంఘం సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం వరంగల్ ఏ నుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన కార్యదర్శిగా ఇటీవల బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్న ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేశంను వరంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్ వర్తక సంఘం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే తో సత్కరించారు. ఈ సమావేశంలో వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్లోని ప్రధాన సమస్యలు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు మార్కెట్లో రూముల ప్లాట్ల కిరాయి అధిక మొత్తంలో ఒక్కసారిగా నాలుగు రేట్లు కిరాయిలు పెంచడంతో వ్యాపారస్తులు బకాయిలు చెల్లించే విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వర్షం పడితే చాలు మార్కెట్ ఆవరణలోకి నీళ్లు చేరి దుర్గంధ మయంగా మారుతుందని సైకిల్ స్టాండు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొత్తగా ఏర్పాటు చేసిన షెడ్ లో లైటింగ్ లేకపోవడంతో రిటైల్ వ్యాపారస్తులు ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే తమ సమస్యలు పరిశీలించాలని కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు తొందర్లోనే సమస్యలు పరిష్కరిస్తానని వ్యాపారస్తులకు భరోసా ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రెసిడెంట్ భజారతి శ్రీనివాస్, కార్యదర్శి గులాం సర్వర్ (మున్నాభాయ్), కోశాధికారి మల్లూరి బాబురావు, గౌరవ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ఎంఏ బాబా, గులాం అఫ్జల్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, టీపీజీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ వర్తక కమిటీ సభ్యులు కాసర్ల రాజు, పరిష గోపి, కర్ర వెంకటేశ్వర్లు, పిన్న మల్లేశం, యుగంధర్ పరుష వీరన్న, రాంప్రసాద్, కారు హరినాథ్, రాయిశెట్టి శ్రీనివాస్, పెరుమాండ్ల శ్రీనివాస్, జారతి వెంకటేశ్వర్లు, బబ్బూరి నాగరాజు, తో పాటు వ్యవసాయ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 13న నర్సంపేటలో బిసి జెఏసి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష

### బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో రాష్ట్ర బిసి జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రహరీ గోడ ముందు ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బిసి జెఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనల కార్యక్రమాలలో భాగంగా ఈనెల 13వ తేదీ గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా బిసిల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బిసి జేఏసి నిర్ణయించడం జరిగిందని అన్నారు. కావున 13వ తేదీన నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారి అమరవీరుల స్థూపం దగ్గరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ప్రహరీ గోడ ముందు నిర్వహించే ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు బీసీ జేఏసీ నేతలకు, బీసీ సంఘాలకు, కుల సంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలకు ధర్మ పోరాట దీక్ష లో



పాల్గొని విజయవంతం చేయాలని బిసి జెఏసి కమిటీ విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు మేరుగు శంకర్ లింగం, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

## 16న విశ్వబ్రాహ్మణుల కార్తీక వనభోజనాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈ నెల 16న ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక వనభోజనాల కార్యక్రమానికి సంఘీయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీరా మోజు నాగరాజారావు, అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి కోరారు. విశ్వబ్రా హ్మణ కార్తీక వనభోజనాల విజయవంతానికి గాను వోపా ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉద్యోగులు, న్యాయవాదులు, వైద్యులు తదితర ప్రముఖులను కలిసి వనభోజనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ జాతీయులు,మామునూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నర్సింగోజు వెంకటేశ్వర్లును కలిసి ఆహ్వానించారు. 2025 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 10 మంది విశ్వబ్రాహ్మణ విద్యార్థులను ఎంపిక చేశామని వారికి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వివరించారు. వనభోజనాలు వరంగల్ మై మాస్టర్స్ పాఠశాల వెనుక ప్రాంతం దూపకుంట రోడ్డు లోని



మామిడితోటలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి చోల్లేటి కృష్ణమాచారి, నాయకులు పెందోట సురేష్ కుమార్,గజ్జెల వీరన్న,వీణవంక సదానందం, శ్రీరామోజు నాగరాణి, రాజనందాచారి, శ్రీరామోజు. నాగసోమేశ్వరాచారి సిద్దోజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లు మరణించిన వారికి సంఘీభావం తెలుపుతూ

### కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజిని నేత ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతీయ జనతా పార్టీ కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత ఆధ్వర్యములో దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన బాంబ్ పేలుడు లో మరణించిన వారికి నివాళులు ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొనడం ఉగ్రవాదుల పిరికి చర్య దేశం లో ఎక్కడ ఉగ్రవాదుల జాడ దొరికిన, ఏదన్నా ఉగ్ర చర్య జరిగిన మన తెలంగాణ సంబంధం వుంటుంది కాబట్టి ఇప్పటికైనా ఉగ్ర కదలికల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని నిన్నటి రోజు దొరికిన ఉగ్రవాదులు ఉన్మత్త విద్య చదివిన వారు అయ్యి కూడా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాల తీస్తున్నారు ప్రతి ముస్లిం ఉగ్రవాది కాకపోయినా దొరికిన ప్రతి ఉగ్రవాది ముస్లిం గా ఉండడం విస్మయానికి గురిచేస్తుంది ఇప్పటికీ మన నగరంలో ఇతర రాష్ట్రాల దేశాల నుంచి అనేక వేల మంది వచ్చి ఇక్కడే ఉంటున్నారు వీరి పై పోలీస్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అక్రమంగా వచ్చినవారిని వెళ్లగొట్టాలని, రాత్రుల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని మన దగ్గర ఎలాంటి సంఘటన జరగక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన




కార్యదర్శి బాకం హరి. శంకర్ ,ఉపాధ్యక్షులు రఘునారెడ్డి ఎరుకల,కనుకుంట్ల రంజిత్,జిల్లా కార్యదర్శి గడల కుమార్, కందుకూరి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ,కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు,సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్ మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్,చొల్లేటి రాఘవాచారి ఉపాధ్యక్షులు మామిడాల సతీష్,మండల కార్యదర్శులు గాదె భిక్షపతి, గబ్బెట ప్రవీణ్ నాయకులు మడిపెల్లి నాగరాజు,అరికల రవి,గోగికర్ క్రాంతి,అల్లి అజయ్ ప్రభాకర్,బ్రహ్మం,రవిరాం, గుడి కందుల జగన్,వంగరి ప్రదీప్ సురేందర్ ,కట్ట రాధిక తదితరులు పాల్గొన్నారు

## బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురండి

### నగర మేయర్ గుండు సుధారాణి.

### పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ పరిధి పోతన నగర్ లోగల సెకండరి ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికం గా తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్లో అన్ని కంటైనర్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయో లేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు గురైన కంటైనర్లను కాంట్రాక్టర్ల ద్వారా రిపేరింగ్ లు చేయించేలా చూడాలని, చెత్తను తరలించిన తర్వాత ట్రాన్స్ ఫర్ స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ షెడ్డు ను పరిశీలించి అట్టి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి వాహనాలు శుభ్రం చేసుకోవడానికి వీలుగా ర్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. చెత్త సేకరణ, వాహనాల తరలింపు, విధులు ముగిసిన వెంటనే ఇక్కడే వాహనాలను శుభ్రపరుచుకునేలా చూడాలని తెలిపారు. విండ్రో కంపోస్ట్ ఏర్పాటు చేసిన షెడ్డును పరిశీలించి బయో కంపోస్ట్ ప్లాంటును త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో భగవంతుని కృపకై దీపం వెలిగించండి

## కరీంనగర్‌లో నవంబర్ 14న ఘనంగా కార్తీక దీపోత్సవం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ చే ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులకు ఆహ్వానం పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ సామూహిక దీపారాధనలో పాల్గొనే అవకాశం కల్పించాలనే సదుద్దేశ్యంతో, నవంబర్ 14, 2025 (శుక్రవారం) సాయంత్రం 6:00 గంటలకు, కరీంనగర్ గాంధీ రోడ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ మండపం ఆవరణలో కార్తీక దీపోత్సవం భవ్యంగా నిర్వహించనున్నట్లు కార్తీక దీపోత్సవ సమితి ప్రకటించింది. ఈ సందర్భంగా కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు మీడియాతో మాట్లాడుతూ ం "కార్తీక మాసం అత్యంత విశిష్టమైనది. దీనిని ఆధ్యాత్మిక మాసంగా పరిగణిస్తారు. శివకేశవుల ఇరువురినీ పూజించడం ఈ మాసం ప్రత్యేకత. ఈ మాసంలో దీపం వెలిగించడం ద్వారా చెడు అనే చీకటిని పారదోలి, వెలుగు అనే జ్ఞానాన్ని మరియు దైవకృపను పొందవచ్చు," అని తెలిపారు. కార్యక్రమం బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ మార్గదర్శకత్వంలో, పర్యవేక్షణలో జరు గుతుంది. ఈ సందర్భంగా వారు భక్తులకు ఆధ్యాత్మిక సందేశం, ప్రవచనం అందజేస్తారు. దీపారాధనకు కావలసిన ప్రమిదలు, నూనె, వత్తులు మొదలైన అన్ని సామాగ్రులు కార్తీక దీపోత్సవ సమితి ద్వారానే సమకూర్చబడతాయి. అని అన్నారు. కరీంనగర్ పట్టణ భక్తులందరూ




కార్యక్రమంలో పాల్గొని, తమ చేతులతో దీపాలను వెలిగించి, అనంతరం తీర్థప్రసాదం స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కావలసిందిగా కార్తీక దీపోత్సవం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంప జగన్ , మహిపాల్, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, గుడిపాటి జితేందర్ రెడ్డి, తోట రాజేందర్, కామారపు నరహరి, దేవ?

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

## జూబ్లీహిల్స్ ఎన్నికలపై మానిటరింగ్..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికలపై మంత్రితో చర్చించారు. ఓటింగ్ శాతంపై మానిటరింగ్ నిర్వహించారు. ఉదయం నుంచి నమోదైన పోలింగ్ శాతం వివరాలను రాజేందర్ రావు మంత్రికి వివరించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారనీ, నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్ కు ఓటర్లు పట్టం కట్టబోతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచవ్యాప్తంగా పెంచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. నవీన్ యాదవ్ విజయంతో కాంగ్రెస్ పార్టీలో రెట్టింపు ఉత్సాహం నెలకొంటుందన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని జూబ్లీహిల్స్ ఎన్నికతో రుజువు అవుతుందని వెలిచాల రాజేందర్ రావ్ పేర్కొన్నారు.



# ప్రజల క్షేమం పోలీసుల లక్ష్యం - డీసీపీ భాస్కర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

శాంతి భద్రతలు పోలీసుల ప్రథమ కర్తవ్యమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లాలోని రామకృష్ణ పూర్ పట్టణంలోని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణ పూర్ ఎస్సై రాజశేఖర్ అధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ పాల్గొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నామని డీసీపీ భాస్కర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టినట్లు తెలిపారు. కాలనీలోని అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని. ఏరియాకు కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు, సరైన ధ్రువపత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలు గుర్తించి జరిమానాలు విధించినట్లు తెలిపారు. బెల్ట్ షాపులను గుర్తించడం, గుడుంబా అమ్మకం చేస్తున్నవారిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కార్మిక ప్రాంత ప్రజలతో మాట్లాడుతు పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు శ్రమిస్తున్న తీరు వెలకట్టలేనిది అని అన్నారు. పిల్లల అలవాట్లు, వారు తిరుగుతున్న వాతావరణం పై తల్లిదండ్రులు దృష్టి పెట్టడం తప్పనిసరి అని అన్నారు. యువత మంచి లక్ష్యాలను ఎంచుకొని ఆ మార్గంలో ముందుకు సాగాలని అన్నారు.



# వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉప్పుల పవన్ రాజ్ ను ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప ట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్య ంలో ఉప్పుల పవన్ రాజ్ ను ఘనంగా సన్మానంచినారు కరీంనగర్ లో జరిగిన కరాటే పోటీల్లో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియ షిప్ గెలుపొందిన సందర్భంగా మరియు రెండు గోల్డ్ మెడల్ ఒక సిల్వర్ మెడల్ గెలుపొందిన సందర్భంగా ఉప్పుల పవన్ రాజ్ ను శాలువా కప్పి సన్మానించారు అభినంది ంచారు అధ్యక్షుడు కోయినేని బాలయ్య గౌరవ అధ్యక్షుడు బింగి శ్రీనివాస్ ప్రధా న కార్యదర్శి సోమినేని మహేష్ ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు వరి లక్ష్మి నారాయణ నామాల శేఖర్ కోశాధికారి రామతీర్థం వేంకటేశ్వర్లు చేకుర్తి నవీన్ చిలుక రమేశ్ ఉప్పుల నర్సయ్య పాల్గొ న్నారు.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నవీన్ యాదవ్ భారీ మెజారిటీ ఖాయం - విట్టల్ రెడ్డిగారి నరసింహారెడ్డి ధీమా

**నీలగిరివార్త - ఎల్లారెడ్డి ప్రతినిధి**



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యా దవ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డిగారి నరసింహారెడ్డిగట్టి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబద్ధత పార్టీ విజయానికి ప్రధాన చోదక శక్తులుగా పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్ విజయంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభత్వం చేపడుతున్న ప్రజారంజక పథకాలు, అభివృద్ధి పనుల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం ఉప ఎన్నిక ఫలితాల్లో స్పష్టంగా కని పిస్తుందని నరసింహారెడ్డి అన్నారు. ఎల్లారె డ్డిలోనూ కాంగ్రెస్ ప్రభంజనంఅంతేకాకుండా, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని నరసింహారెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల కారణంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని నరసింహారెడ్డి ధీమా తెలియజేశారు. ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని, ఈ ఫలితాలు స్థానిక సంస్థల ఎన్నికలకు మంచి ఉత్సాహాన్ని ఇస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# అందెశ్రీ మృతి తీరని లోటు - టీ.పీ.సీ సీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని టీ.పీ.సీ.సీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సుగుణ మాట్లాడుతు తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి అందెశ్రీ అందించిన సేవలు మరువలేనివని అయిన లేని లోటు పూడ్చలేనిది అని అన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాడి ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని అన్నారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం అని అన్నారు. ఆయన అందించిన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ ప్రజల గుండెల్లో సజీవంగా ఉంటారని అన్నారు. మహనీయుడి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్ సునీల్, కాంగ్రెస్ నాయకులు పంద్రం శేక్కు, పద్మ శ్రీ కనక రాజు గుస్సాడి అసోసియేషన్ అధ్యక్షులు కనక సుదర్శన్, కళాకారులు సోయం రమేష్, ఆత్రం దేవుషా, పంద్ర శేకు, సీడాం భీము, జూగ్నాక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ విద్యా దినోత్సవం మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతి ఉత్సవాలు

## ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాల సనుగులలో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొదటి విద్యాశాఖ మంత్రి మౌలనా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి వారి చిత్ర పటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ విద్య మాత్రమే సమాజాన్ని మారుస్తుంది దేశాన్ని అభివృద్ధి చేస్తుందని అంటూనే భారతదేశ తొలి విద్యా మంత్రిగా విశిష్ట సేవలందించిన గొప్ప నాయకుడు ఆజాద్ గారని వారు స్వాతంత్ర్య సమర యోధుడుగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వారు విద్యావేత్తగా జర్నలిస్టు మరియు గొప్ప ఆలోచనాపరుడిగా ఉన్నారని భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర కీలకమైనదని మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగా పథకాన్ని రూపొందించి అనుసరించి జాతీయ ఏకతకు ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు స్వాతంత్ర్యం అనంతరం భారతదేశానికి తొలి విద్యా మంత్రిగా 1947 నుండి1958 వరకు పనిచేసినారు అజాద్ విద్య అందరికీ చేరాలనే మహోన్నత లక్ష్యంతో అనేక ప్రభావవంతమైన చర్యలు చేపట్టారు ఉచిత ప్రాథమిక విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు ఐఐటీలు యుజిసి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ విస్తరణ వంటి ప్రధాన విద్యాసంస్థల స్థాపనకు దోహదం చేశారు సాంస్కృతిక పరిరక్షణ కోసం సాహిత్య అకాడమీ లలిత కళా అకాడమీ సంగీత నాటక అకాడమీ ఏర్పాటు జరిగేలా మార్గం చూపారు శాస్త్రీయ భావన జాతీయ ఏకత, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ నాతరి నాగమణి చింతల హరిష్మా మ్యాదరి నవ్య వంగ మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.



# స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తరలిస్తే కేసులు

## వాహనాల టాక్స్ ను క్రమం తప్పకుండా చెల్లించాలి

## పన్ను చెల్లించని వాహనాలకు భారీ జరిమానా

## నిరంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

## మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ లో స్కూల్స్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే, అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ వంశీధర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించని ఫిట్నెస్ లేని ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఎఎంవిఐ పృధ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య రమ్య ప్రశాంత్ పాల్గొన్నారు.



# లారీని తప్పించబోయి పొదల్లోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు పలువురికి స్వల్ప గాయాలు

## వేములవాడ నుంచి కోరుట్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సు

## కథలాపూర్ వద్ద ఘటనబీ త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




వేములవాడ నుంచి కోరుట్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు మంగళవారం పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కథలాపూర్ మండలం ఇప్పపెల్లి సమీపంలో రహదారిపై ఇండియన్ గ్యాస్ సిలిండర్లతో వస్తున్న లారీని తప్పించే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకుపోయింది. ఈ ఆకస్మిక పరిణామాంతో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ, బస్సు వేగం అదుపులోనే ఉండటం, చెట్ల పొదల్లోకి దూసుకుపోవడం వలన బస్సు బోల్తా పడకుండా నిలిచింది. ఈ ప్రమాదంలో కొద్దిమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలైనప్పటికీ, మిగతా ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడటంతో ఆర్టీసీ అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల సహాయంతో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు కారణాలపై ఆర్టీసీ అధికారులు పోలీసులు విచారణ చేపట్టారు.

# మంచి అలవాట్లే ఆరోగ్య సంజీవని - జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా మంగళవారం ఆరోగ్య, శారీరక, మానసిక మిషన్ హెల్తీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మిషన్ హెల్తీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు బాగుంటాయి అని అన్నారు. మనం మన కుటుంబాలు బాగున్నప్పుడు ఈ సమాజం బాగుంటుందని తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. రోజు వారి ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవడం ఆరోగ్య సంజీవని అని స్పష్టం చేశారు. యోగ గురువు షణ్ముఖ శివచంద్ర శాస్త్రీయ పరిశోధన పై హాజరైన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.లలిత్ ప్రసాద్, కార్మిక సంఘం నాయకులు దాగం మల్లేష్, అధికారులు టి శ్రీధర్, అశోక్, అసిఫ్, శంకర్, సెక్యూరిటీ అధికారి రవి పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి కరాటే పోటీలలో వేములవాడ విద్యార్థుల ప్రతిభ

**ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన ఉప్పుల పవన్ రాజ్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జాతీయ కరాటే పోటీలలో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతోపాటు జూనియర్ ఓపెన్ కుమ్మితే విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు ఇటీవలే కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సిఎస్ కె ఐ ఫౌండర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు కుమితే విభాగాలలో నాంపల్లి రిశ్విన్ బంగారం బొడిగె క్రాంతి కుమార్ భవ్యష్, సరస్వతి సిహెచ్ సూర్య జయచంద్ర రానా విరాట్ వెండి పతకాలు సిద్దు దీవెర్ష్ విగ్నయ్య వేదనశీ కార్తీక్ ఎన్.సన్మయ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒకిన వా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్ కుమార్ కుమార్ సీనియర్ మాస్టర్లు మొండయ్య సంపత్ కుమార్ సురభి వేణుగోపాల్ రాజిరెడ్డి లింగయ్య టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్ వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనకరపు రాజశేఖర్ తిరుపతి లోలోపు రాజు తదితరులు అభినందించారు.



# కార్మికుల ఉద్యోగుల ఆరోగ్యం ముఖ్యం

**మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి పురపాలక సంఘం ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ సూచనల మేరకు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం మరియు సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ శిబిరంలో 76 మంది మున్సిపల్ సిబ్బంది పాల్గొని విశేష స్పందన చూపారు. శిబిరం వైద్యులు మున్సిపల్ సిబ్బంది నుండి రక్త నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా వారికి అవసరమైన వైద్య సలహాలు, ప్రాథమిక చికిత్సలు అందించారు.

**మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ:**

సిబ్బంది ఆరోగ్యమే పురపాలక వ్యవస్థ బలం అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యవంతుడిగా ఉంటేనే ప్రజా సేవ మరింత సమర్థవంతంగా సాగుతుంది. ఈ తరహా శిబిరాలను నిరంతరం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ గోపాల్, సేవా సంఘం నిర్వాహకులు సాయి కిరణ్, ఓఆర్డబ్ల్యూ సరిత, మేనేజర్ వాసంతి, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, పారిశుద్ధ కార్మికులు, వాటర్మెన్లు, తదితరులు మున్సిపల్ సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.



# నాగిరెడ్డిపేటలో వైకుంఠ రథం ఏర్పాటు గ్రామస్తుల అద్భుత ఐక్యత

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్)**

సమాజ సేవలో నాగిరెడ్డిపేట గ్రామ ప్రజలు మరోసారి తమ ఉదారతను, ఐక్య తను చాటుకున్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామ ప్రజలందరూ కలిసి, ఆర్థిక సాయం ద్వారా ఒక అత్యాధునిక వైకుంఠ రథాన్ని (మృతదేహాన్ని తరలించే వాహనం) ఏర్పాటు చేసుకున్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి గ్రామ పెద్ద లు, యువజన సంఘం నాయకులు ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజిరెడ్డి , విట్టల్ రెడ్డి గారి నరసింహారెడ్డి, మన్య వెంకటి ,సాయ గౌడ్ ,మల్లేశం ,కుర్మ రవి ,భూషణం , రాజిరెడ్డి , యువజన సంఘం నాయకులు,తదితరులు కలిసికట్టుగా కృషి చేసి ఈ వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. మృతదేహాలను తరలించేందుకు ఈ రథం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా, గ్రామంలోని యువజన సంఘం నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.



నాగిరెడ్డిపేట గ్రామ ప్రజలు తమవంతుగా అందించిన ఆర్థిక సాయం, వారిలోని సేవా దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను స్పష్టం చేస్తోంది. ఇటువంటి సేవ కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయి.

# ఎల్లారెడ్డి మైనారిటీ పాఠశాలలో జాతీయ విద్య దినోత్సవ వేడుక

**పాల్గొన్న ఎంపీడీవో తాహెరా బేగం.మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్.**

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

విద్య యొక్క ప్రాముఖ్యతను, మైనారిటీ సంక్షేమ లక్ష్యాలను స్ఫూర్తిమంతం చేస్తూ, ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో మంగళవారం నాడు అట్టహాసంగా కార్యక్రమం జరిగింది. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఈ వేదికపై జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ప్రిన్సిపాల్ మహ్మద్ రఫత్ , స్థానిక ఎంపీడీవో తహేరా బేగం , ఎంపీఓ అతినారపు ప్రకాష్ , మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ , మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ, “విద్య అనేది కేవలం అక్షరాలు నేర్చుకోవడం కాదు, అది జీవితాన్ని అర్థం చేసుకునే జ్ఞానజ్యోతి. మౌలానా ఆజాద్ దేశంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా మైనారిటీ వర్గాలు, మెరుగైన విద్యను పొందాలని కలలు కన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి, ఉత్తమ పౌరులుగా ఎదగాలి” అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మైనారిటీ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వాటిని వినియోగించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను




ప్రోత్సహించారు. పాఠశాలలో జరిగిన ఈ దినోత్సవాలు విద్యార్థులలో స్ఫూర్తిని, సామాజిక అవగాహనను పెంపొం దించాయని ప్రిన్సిపాల్ మహ్మద్ రఫత్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: మైనారిటీ సంక్షేమ దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి జయరాజ్, డీ.పి. ఆర్.ఓ తిరుమల, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, నవంబర్ 11న మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఈ రోజే భారతదేశపు తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం కూడా అని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం గులాం ముహియుద్దీన్. ఆయన “మౌలానా ఆజాద్” గా ప్రసిద్ధి చెందారు. భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరైన ఆయన గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి, 1940లో రామ్‌ఘర్ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1946 వరకు ఆ పదవిలో కొనసాగారు. స్వాతంత్ర్యం అనంతరం 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో విద్యా మంత్రిగా పనిచేసి, భారత



దేశ ఆధునిక విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఆయన ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రధాన విద్యా, శాస్త్రీయ సంస్థలు ఏర్పాటయ్యాయి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1992లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించబడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రజావాణి లో 80 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజావాణి లో వస్తున్న అర్జీలకు అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి అని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ . ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ , డిప్యూటి కలెక్టర్ రవితేజ, ఆర్డీఓ లు కామారెడ్డి వీణ, , ఎల్లారెడ్డి పార్థసారథి రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా వింటూ సంబంధిత ఆయా శాఖ జిల్లా అధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాల పై దరఖాస్తుదారులకు సరైన సూచనలు అందించాలని తెలిపారు. అలాగే ప్రజావాణి పెండింగ్ లో ఉన్న ఆయా జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం 80 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి లో ఆయా జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మాట నిలుపుకున్న ప్రజానాయకుడు: అభివృద్ధి, సంక్షేమం, ఆధ్యాత్మికందిఅన్ని కలిస్తే - ఎమ్మెల్యే మదన్ మోహన్

**ఎల్లారెడ్డి పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి చేసి, భక్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఆయన పర్యవేక్షణలో మంగళవారం నాడు ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.**

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రగతిలో భాగస్వామ్యం భక్తులు కోరిన మేరకు అయ్యప్ప స్వామి ఆలయానికి సీసీ రోడ్ నిర్మాణం మరియు పరిసరాల అభివృద్ధి పనులను ప్రారంభించారు. తక్షణ చర్యలో భాగంగా హామీ ఇచ్చిన వారం రోజుల్లోనే పనులు మొదలుపెట్టడం ద్వారా, ప్రజల పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. ప్రజల అభ్యర్థనలకు తక్షణ స్పందనతో పనులు ప్రారంభించడంపై భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు మదన్ మోహన్ మాత్రమే” అని ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు. అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారు మరోసారి ప్రజానాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు అధ్యక్షులు పద్మ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్, కృష్ణారెడ్డి పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# పార్టీ వృక్షం లాంటిది. నమ్మిన వాళ్లని నీడనిస్తుందే తప్ప: హాని చెయ్యదు

## ఎమ్మెల్యే రేగం. మత్స్య లింగం.

దుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వృక్షం లాంటిదని, నమ్మిన వాళ్లకి నీడనిస్తుందే తప్ప: రాజకీయ భవిష్యత్తుని హాని చేయదని అరుకు ఎమ్మెల్యే రేగం. మత్స్య లింగం స్థానిక వైఎస్ఆర్సిపి సర్పంచ్లకు ఎంపీటీసీలకు క నాయకులకు కార్యకర్తలకు హిత బోధించారు. పోతంగి పంచాయతీ కేంద్రం లోగల కిడారి కమ్యూనిటీ భవన ప్రాంగణంలోమంగళవారం వైయస్సార్ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం. చాణక్య నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న సంస్థగత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సైనికుల పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల్లో ఎటువంటి తారతమ్యాలు లేకుండా పార్టీ బలోపేతానికై శ్రమించాలని ఆయన సూచించారు. పార్టీ పలాలను పొందుతూ వ్యక్తిగత అవసరాన్ని బట్టి ప్రయోజనాలను ఆశిస్తూ పార్టీని నిర్వీర్యం చేసే వ్యక్తులు ఉంటే దయచేసి పార్టీ నుంచి నిష్క్రమించాలని ఎమ్మెల్యే భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సూపర్ ఎంపీపీ సింహాచలం, వైసీపీ ఆనందరావు స్థానిక సర్పంచ్ వైస్ సర్పంచ్లు వెంకటరావు జగ్గు



నాయుడు లు, మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు ఏం శ్రీరాములు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాం అరకులోయ సూపర్ జడ్పిటిసి అశోక్ కుమార్ పంచాయితీ కార్యదర్శి అధ్యక్షులు శంకర్ విజయదశమిల్లు, మహిళా విభాగ నాయకురాలు కే నిర్మల భవిత పంచాయితీ సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 14 నుండి 58వ జాతీయ గ్రంధా లయ వారోత్సవాలు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



ఈనెల 14 నుండి 20 వరకు చోడవరం శారద గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలు నిర్వహించను న్నట్లు ఇంచార్జ్ గ్రంథాలయాధికారిని ఎం. ఎస్.ఎల్. జోగేశ్వరి మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 14న బాలల దినోత్సవం, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నిర్వహిస్తామని, 15 న ఉదయం 6, 7, 8 తరగతుల విద్యార్థులకు "ప్లాస్టిక్ రహిత భారత దేశం" అనే అంశంపై వ్యాస రచన పోటీలు, మధ్యా హ్నం ఇంటర్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. 16న గరిమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో సాహిత్య సమ్మేళనం, 17న 6 నుండి 10 విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, 18న పర్యావరణ పరి రక్షణ – మన వంతు కృషి" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, 20న ప్రముఖులచే వ్యక్తత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం, ముగింపు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు మండలం నెల్లటూరు గ్రామంలో శ్రీ సీతారామస్వామి కళ్యాణ మండపము నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల గ్రామస్థాయి అధ్యక్షులు క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జులు పలు పదవుల నాయకులను ఎన్నుకునీ వారి ప్రమాణ స్వీకార కార్యక్రమాని నిర్వహించారు. , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారుఈ కార్యక్రమం కొవ్వూరు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన కమిటీ ఇన్చార్జిలతో ప్రమాణ స్వీకారం చేయించారు శాసన సభ్యులు మాట్లాడుతూ పదవులను పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సక్రమంగా నిర్వర్తించాలని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్కరు తమ కార్యాచరణను మార్చు కోవాలని అ  ో ఎటువంటి సమస్యలు ఉన్న ప్రత్యేకంగా ఆయన దృష్టికి తీసు కురావాలని తెలియజేశారు ప్రజలకు ప్రతి ఒక్కరికి వారి సమస్యలను పరిష్కరించే విధంగా మీరు పని చేయాలని కోరారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సేవలో ప్రతి ఒక్క నాయకులు తప్పనిసరిగా హాజరై పని చేయాలని ఆయన అన్నారు,. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన మండల అధ్యక్షుడిగా చిటికెన పెంటారావు , ఉపాధ్యక్షుడు



ప్రత్తిపాటి సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ బొడ్డు కేశవ కుమార్, కు పూలమాలలు వేసి అభినందించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, తాళ్లూరి హరిచంద్ర ప్రసాద్, కేతా సాహెబ్, గారపాటి శ్రీనివాస్, బొల్లిన శివ నాగేంద్ర, కరటూరి సతీష్, నందిగం వీర వెంకట సత్యనారాయణ, ఈడుపుగంటి సుబ్బారావు, ఎంట్రప్రగడ అబ్బులు చౌదరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జొన్నకుటి సుబ్బారావు, దొంగ రామకృష్ణ, అబ్బూరి సీతా రాముడు, కోడూరు కాశి, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డు దారులు ఈ - కెవైసి తప్పనిసరి

## జనసేన యువ నాయకులు చక్రధర్

దుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధిజి



స్మార్ట్ రేషన్ కార్డు దారులు తప్పనిసరిగా ఈ - కెవైసి చేయించుకోవాలని జనసేన పార్టీ యువ నాయకులు మజ్జి విఎస్ చక్రధర్ లబ్ధి దారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టిందని ఇంకా చాలా మంది లబ్ధిదారులు ఈ - కెవైసి చేయించుకోలేదని అన్నారు. ఈ - కెవైసి చేయని వారి రేషన్ కార్డులు రద్దు చేసే అవకాశం ఉందని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ - కెవైసి చేయడం ద్వారా నకిలీ రేషన్ కార్డులను పూర్తిగా తొలగిం చవచ్చని అంతే కాకుండా నిజమైన లబ్దిదారులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని అన్నారు. రేషన్ కార్డు తీసుకోని వారు వెంటనే తీసుకుని రేషన్ డీలర్ల వద్ద వేలి ముద్రలు వేసి ఈ - కెవైసి చేసుకోవాలన్నారు. ఇప్పటికే రేషన్ డీలర్లు వారి వద్ద ఉన్న రేషన్ కార్డులు తహసిల్దార్ కార్యాలయాలకు పంపిస్తున్నారని కావున కార్డులు పొందని లబ్ధిదారులు నేరుగా తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్ళి కార్డులు పొందవచ్చని తెలిపారు.

# ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కృషితో పీ4 కార్యక్రమంలో భాగంగా ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గెడ్డం విలియమ్స్ వారి కుమారుడు మనష్షే బాబు వారి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. కొవ్వూరు క్రిస్టియన్ పేటలో విప్పర్తి సుబ్బాయమ్మ ఇల్లు మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలిపోయింది. బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ ఎల్. సి.ఓ. ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,ఎఫ్రాఈము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి సమక్షంలో ఇటీవల గృహము కాలిపోయి నిరాశ్రయులైన కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో కొత్త ఇల్లు గృహ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో డాక్టర్ జి మనిషా ,జి.మధు , జి.రాహుల్ ,కే. జోసఫ్ కే.సంతోష్ , పాస్టర్స్ ఫెలోషిప్ సేవకులు స్థానికులు క పాల్గొన్నారు.



# కళాశాల హాస్టల్ విద్యార్థినిలకు సొంత భవనాలు నిర్మించాలి -ఎస్ఎఫ్ఐ

దుంబ్రిగుడ:-నీలగిరి వార్త ప్రతినిధి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, శ్రీను డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు . కళాశాలలో నెలకొంటున్న సమస్యలను విద్యార్థినిలు ఎస్ఎఫ్ఐ నాయకులు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కళాశాల ఎదుట నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం సక్రమంగా పెట్టని వార్డెన్ ను మార్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ఆ సమస్యలపై అడుగుతున్న విద్యార్థి సంఘ నాయకులను పాఠశాల, కళాశాలలోపల వెళ్లకుండా యాజమాన్యం ద్వారా అడ్డుకుంటున్నారన్నారు. విద్యార్థి సంఘాలకు అనుమతి లేదని అడ్డుకుంటున్న గిరిజన విద్యాశాఖ అధికారి పద్ధతి మార్చుకోవాలన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడి తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. వెంటనే ప్రిన్సిపాల్ కు ప్రత్యేక ఆఫీస్ గదిని ఏర్పాటు చేయడంతో పాటు స్టాప్ కు ప్రత్యేక గది సైన్సు ల్యాబ్ తో పాటు కాలేజీ ప్రహరీ కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు కళాశాలకు అదనపు భవనాలు నిర్మించి విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్



చేశారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి కళాశాల విద్యార్థులకు ప్రత్యేక వసతి భవనాల సౌకర్యం కల్పించడంతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా ఆందోళన ఉదృతం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జీవన్, కృష్ణ, మండల నాయకులు అప్పలరాజు, సాయిచరణ్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేద్దాం

## వైసీపీ మండల కన్వీనర్ సి. విశ్వనాథ్ రెడ్డి

మంత్రాలయం, నవంబర్ 11 (నీలగిరి వార్త)

మంత్రాలయం:మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వై.ప్రదిప్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు మంత్రాలయంలో జరగబోయే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంలో పాల్గొనాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మంత్రాలయం మండలంలోని చిలకలడోన గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరూ కలిసి ఈ ప్రజా ఉద్యమ పోరాటంలో మండల నాయకులు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ కలిసి ప్రజా ఉద్యమ పోరాటాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరేష్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,హనుమప్ప, అంజి, రఘు, డీకే.వీరేష్, దబ్బ హనుమంతు, డీలర్ రఘు,భాస్కర్ రెడ్డి,గుంటెప్ప,సంసోన్, దేవరం,గుండు పోగుల నేపాల్,దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీకి పట్టుబడ్డ మరో అవినీతి తిమింగలం

## పట్టుబడ్డ ఎం. అలమండ విఆర్ఓ

దేవరాపల్లి,నీలగిరి వార్త ప్రతినిధి

రైతు నుంచి లంచం తీసుకుంటున్న వీఆర్వోను ఏసీబీ అధికారులు మంగళవారం సాయంత్రం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనకాపల్లి జిల్లాలో జరిగిన ఈ ఏసీబీ దాడిలో ఎం. అలమండ వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న చుక్క సూర్యనారాయణ రైతు నుంచి లంచం తీసుకున్న తర్వాత ఏసిబి అధికారులు దాడులు చేసి తన ప్యాంటు జేబు నుంచి తీసుకున్న లంచం 20 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక విలేకరులకు విశాఖ ఏసీబీ డి.ఎస్.పి బి వి ఎస్ ఎస్ రమణ మూర్తి వెల్లడించారు. మండలంలోని పెద నంది పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తన బంధువులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం కోసం గత నెలలో మోటేషన్ చేశారన్నారు. దీనికి సంబంధించి విఆర్ఓ సూర్యనారాయణ 25 వేల రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇస్తేనే పనిచేస్తామని, పట్టాదారు పాస్ పుస్తకాలు పూర్తి అయిన ఇవ్వడం జరగదని రైతుకు చెప్పడంతో గత్యంతరం లేక ఆ రైతు ఈనెల 9న విశాఖ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో విశాఖ ఏసీబీ డిఎస్పి రమణమూర్తి తన బృందంతో మెరుపు దాడి చేశారు. వావిలపాడు సమీపంలోని నల్లబెల్లి కల్లాల వద్ద లంచం తీసుకున్న ఎం. అలమండ విఆర్ఓ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విచారణ జరిపి, వీఆర్వో ఇంటిలో కూడా సాదాలు నిర్వహించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన రికార్డులను ఏసిబి అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తామని ఏసీబీ డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి రమణమూర్తి



మాట్లాడుతూ ప్రజలు ఏటువంటి పరిస్థితుల్లోనైనా ప్రభుత్వ ఉద్యోగికి లంచం ఇవ్వవద్దని, అలా లంచం తీసుకొని పని చేస్తే ఎంతటి అధికారి అయినా జైలు పాలు కావడం తప్పదన్నారు. ఏసీబీ దాడుల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణరావు, వెంకట్రావు, సుప్రియ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.